0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 240 విశాఖపట్నం, 08 జూలై 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

ఫలక్‌నుమా రైలుకు అగ్నిప్రమాదం

ప్రయాణీకులు సురక్షితం

వేగంగా ప్రయాణిస్తున్న రైల్లో ఒక్క సారిగా మంటలు చెలగేరాయి. ప్రయాణీకులు హాహాకారాలు చేసారు. చైన్ లాగటంతో ప్రయాణీకులంతా కిందకు దిగేసారు. ఏకంగా బదు బోగీలు మంటల్లో చిక్కుకున్నాయి. పూర్తిగా దహనమయ్యాయి. మరో అరగంటలో గమ్యస్థానానికి చేరుకుంటామనే సమయంలో ఈ ప్రమాదం జరిగింది. త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. పగలు సమయం కావటంతో ప్రమాదం గుర్తించారు. : హౌరా నుంచి సికింద్రాబాద్ వస్తున్న ఫలక్ నుమా ఎక్స్ ప్రెస్ లో ఘోర ప్రమాదం జరిగింది. మరో అరగంటలో సికింద్రాబాద్ చేరుకోవాల్సిన సమయంలో ఒక్క సారిగా బొమ్మాయపల్లి - పగిడిపల్లి మధ్య రైలులో మంటలు చెలరేగాయి. ఒక్క సారిగా పొగ అలముకుంది. దీంతో ప్రయాణీకులు ఏం జరుగుతుందో అర్థం కాలేదు. వెంటనే చైన్ లాగి రైలును ఆపటంతో వెంటనే అందరూ కిందకు దిగేసారు.

ఉదయం సమయం కావటంతో ప్రయాణీకులు జరుగుతున్న ప్రమాదాన్ని వెంటనే పసి గట్టారు. కిందకు దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. రైలులోని

(మిగతా 2లో)

డిజైన్ థింకింగ్ సదస్సు ప్రారంభించిన కేంద్రమంత్రి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సృజనాత్మక ఆలోచనలతో సమిష్టిగా పనిచేయాలని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి వి.నారాయణ స్వామి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ట్రాన్స్ డిసిప్లినరీ హబ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ సంయుక్తంగా నిర్వహిస్తున్న డిజైన్ థింకింగ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ డిజైన్ థింకింగ్ మైండ్‌సెట్‌ని అలవాటు చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో డిజైన్ థింకింగ్ బలమైన సాధనంగా మార్పుచెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విభిన్న శాస్త్ర అంశాలను మిళితం చేస్తూ సదస్సు నిర్వహణ చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయ విజేతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలుస్తారన్నారు. ప్రతి వ్యక్తి తన సామర్థ్యాలను రుజువు చేసుకునే వేదికలుగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తున్నాయన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్న విధానం పట్ల కేంద్ర మంత్రి హర్షం వ్యక్తం చేశారు. దార్శనికతతో పనిచేస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి నాయకత్వం ప్రగతి చోదకంగా నిలుస్తుందన్నారు. జ్ఞానానికి ఉన్నత వేదికగా ఆంధ్రవిశ్వ విద్యాలయం నిలుస్తున్న విధానం

(మిగతా 2లో)

ఎస్వీబీసీకి విశ్వవాప్త గుర్తింపు : వైవి.సుబ్బారెడ్డి

తిరుపతి, (విశాఖ సమాచారమ్): నాలుగేళ్ల తమ ధర్మకర్తల మండలి హయాంలో శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందని టీటీడీ ఛైర్మన్ శ్రీ వైవి.సుబ్బారెడ్డి చెప్పారు. రాబోయే రోజుల్లో ఎస్వీబీసీ ద్వారా మరింత విస్తృతంగా ధర్మప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని తెలిపారు.

ఎస్వీబీసీ 15వ వార్షికోత్సవం శుక్రవారం తిరుపతిలోని ఛానల్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావడానికి కూడా భయపడిన సమయంలో ఈవో శ్రీ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా చక్కటి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేశారని చెప్పారు. ఎస్వీబీసీ ద్వారా ప్రసారం అయిన సుందరకాండ, భగవద్గీత లాంటి పారాయణాలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయన్నారు. తద్వారా ఛానల్‌కు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వీక్షకులు పెరిగారని, ఎస్వీబీసీ యూట్యూబ్, ఆన్‌లైన్ రేడియో కూడా భక్తుల

(మిగతా 2లో)

షర్మిల రాకతో మారిన జగన్ షెడ్యూల్

అమరావతి: వైఎస్సార్ కుటుంబం లో విబేధాలు మరోసారి బయటపడ్డాయి. శనివారం (8వ తేదీ) ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించే కార్యక్రమంలో అన్న సీఎం జగన్ సోదరి షర్మిలవిడి విడిగా కార్యక్రమంలో పాల్గొననున్నారు. గతంలో ఇద్దరూ కలిసి నివాళులర్పించినా ముభావంగా కనిపించేవారు. అయితే ఈసారి మాత్రం వేర్వేరు సమయాల్లో తండ్రి సమాధి దగ్గరకు వెళుతున్నారు. శుక్రవారం రాత్రి షర్మిల తన తల్లి విజయలక్ష్మి తో కలిసి ఇడుపులపాయ చేరుకోనున్నారు. శనివారం ఉదయం వైఎస్‌కు నివాళులర్పించి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరనున్నారు.

కాగా షర్మిల రాకతో జగన్ తన షెడ్యూల్ మార్చుకున్నట్లు

(మిగతా 2లో)

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు కమిషనర్ క్లాస్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించరాదని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మూడు, నాలుగు జోనల్ పరిధిలోని జగదాంబ జంక్షన్, పూర్ణ మార్కెట్, ప్రధాన రోడ్డు, పాత పోస్ట్ ఆఫీస్, పార్టు రోడ్డు, పాత మున్సిపల్ ఆఫీస్, ఫిషింగ్ హార్బర్, సత్యం జంక్షన్, హెచ్.బి.కాలనీ, వెంకోజిపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించరాదని ప్రతీ ప్రాంతంలో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, ముఖ్యంగా ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో చెత్త ఎక్కువగా ఉందని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే చెత్త తొలగించాలని ఆదేశించారు. ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో చెత్త ఎక్కువగా పడుతున్నందున ఆ ప్రాంతంలో డంపర్ బిన్ లు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్లు ఆదేశించారు. త్వరలో స్వచ్ఛ సర్వేక్షన్-2023 బృందం రానున్న దృశ్య ప్రతీ ప్రాంతం శుభ్రంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇరుకుగా ఉన్న గల్లీ ప్రాంతంలో

(మిగతా 2లో)

రూ.2వేల నోట్ల మార్పిడి ఘటన

సీఐతో సహా 4గురు అరెస్ట్ : సీపీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో రూ.2వేల నోట్ల మార్పిడి ముఠా వద్ద డబ్బు కాజేసిన ఏఆర్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత సహా మరో ఇద్దరు హోం గార్డులను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సీపీ త్రివిక్రమవర్మ మీడియాకు వెల్లడించారు. "విశ్రాంత నావెల్ అధికారులు కొల్లి శ్రీను, శ్రీధర్ తమ వద్దనున్న రూ.2 వేల నోట్లు మార్చుకునేందుకు సూరిబాబు అనే మధ్యవర్తిని ఆశ్రయించారు. రూ.90 లక్షల విలువైన రూ.500నోట్లు ఇస్తే.. రూ.కోటి విలువైన రూ.2000 నోట్లు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే, నగదు మార్పిడిలో ఇబ్బంది రాకుండా ఉండేందుకు సూరిబాబు.. ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత వద్ద హోం గార్డులుగా పని చేస్తున్న శ్యామ్ సుందర్, శ్రీనులను ఆశ్రయించారు" అని సీపీ తెలిపారు.

ఆ తర్వాతే కథ అడ్డం తిరిగింది. హోంగార్డులు సూరిబాబునే బెదిరించి.. రూ.10 లక్షల ఒప్పందాన్ని రూ.20 లక్షలకు తీసుకెళ్లారు. ఆ మొత్తాన్ని స్వర్ణలత సహా అందరూ పంచుకున్నారు. విషయం

(మిగతా 2లో)

మంగళాశాసనములు

శ్రీమాన్ రేజేటి
శ్రీరామాచార్యులు గారు

ఉత్తరాంధ్ర జిల్లాల అర్చక పురోహితుల
ఆత్మీయ సదస్సు
వేదిక : ఎస్.ఎన్.ఆర్. ఫంక్షన్ హాల్, సింహాచలం
తేది : 08-07-2023, శనివారం

ముఖ్య అతిథి

శ్రీ జీవీఎల్ నరసింహారావు గారు
గౌ॥ రాజ్యసభ సభ్యులు

శుభాకాంక్షలతో
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
ఫోన్ : 9393949345

విద్యా ప్రమాణాలు పెంపునకు కృషి చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కళాశాలలో విద్యా ప్రమాణాలు మరింత పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి అధికారులు, ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మోడల్ పాఠశాలలు, కళాశాలలో విద్యా ప్రమాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విద్యాసంస్థల నుండి ఎంతమంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు ఇంజనీరింగ్, ఎంబిబిఎస్, ఐఐటి, ఎన్ఐటి జేఎన్టియూ మొదలైన వాటికి ఎందరు అర్హత పొందారని ఆరా తీశారు. ఉన్నత ప్రమాణాలతో శాస్త్ర సాంకేతిక విద్య బోధించేందుకు నిపుణులు నిష్ణాతులైన లెక్చరర్ లచే అప్లైడ్ క్లాసులు నిర్వహించాలన్నారు. ప్రతివారం పరీక్ష నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచే విధంగా బోధన అంశాలను రూపొందించాలన్నారు. ఈ విషయమై ఎప్పటి కప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి ఎక్కువ మంది విద్యార్థులు ఇంజనీరింగ్ ఎంబిబిఎస్ ఎంబిఎ మొదలైన ఉన్నత విద్యలకు అర్హత సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఆర్ ఐ ఓ సుజాత, డీఈవో మాహాలక్ష్మమ్మ, ఎస్సీ బీసీ వెల్ఫేర్ డీడీలు అజయ్ బాబు, రాజేశ్వరి ఏటిడబ్ల్యూటి నాగ శిరీష, జిల్లాలోని పాఠశాలల ప్రిన్సిపాల్ లు, పూర్వ ప్రిన్సిపాల్ విశ్వనాథం వివిధ కాలేజిల లెక్చరర్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ లబ్ది కల్పించండి

పాడేరు/జి. మాడుగుల, (విశాఖ సమాచారమ్): అర్హులందరికీ లబ్ది చేకూరే విధంగా అధికారులు కృషి చేయాలని జెడ్పిటిసి సభ్యురాలు డా. వెంకటలక్ష్మి అధికారులను కోరారు. శుక్రవారం జి.మాడుగుల మండల పంచాయితీ 1, గెమ్మిలిసచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జెడ్పిటిసి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగనన్న సురక్ష పథకశిభిమ్ ద్వారా అవసరమైన ధృవపత్రాలు జారీ చేయాలని, తద్వారా పథకాల లబ్ది చేకూర్చాలని కోరారు. ఇదివరకు ధృవపత్రాల కోసం అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి తిరిగేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా వాలంటీర్లే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని అవసరమైన ధృవపత్రాల జారీకి చర్యలు తీసుకోవడం గొప్ప విషయమని అందుకు ముఖ్యమంత్రికి అందరము రుణపడి వుండాలని సూచించారు. ప్రజలకు అవసరమైన ధృవపత్రాలను సచివాలయాల ద్వారా అప్లైడ్ చేసి ఒక్క రోజులోనే అందించటం చారిత్రాత్మక విషయమని అమె పేర్కొన్నారు. ఈ జగనన్న సురక్ష పథకంలో గుర్తింపబడిన 11 రకాల సేవలను లబ్దిదారులకు ఉచితంగా అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

1450 ధృవ పత్రాలు మంజూరు - 670 ధృవపత్రాలు పంపిణీ

మండల ప్రత్యేకాధికారి డిపిఆర్ఓ పి. గోవింద రాజులు మాట్లాడుతూ మండల పరిధిలో గల వంజరి-1 సచివాలయం ద్వారా సుమారు 700 దరఖాస్తులు అప్లైడ్ చేయడం జరిగింది, 350 ధృవపత్రాలు పంపిణీ చేయటం జరిగిందని, అదే విధంగా గెమ్మిలి సచివాలయం ద్వారా 850 దరఖాస్తులు అప్లైడ్ కాగా 320 మందికి ధృవపత్రాలు పంపిణీ చేయటం జరిగిందని తద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో 669 ధృవపత్రాలు లబ్దిదారులకు పంపిణీ చేయటం జరిగిందని వివరించారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి స్పందన

పాడేరు, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్పందన ఫిర్యాదులకు సక్రమంగా ఎండార్స్మెంటు చేయని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. శుక్ర వారం ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో 135 ఫిర్యాదులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాస, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వర రావు, డి ఆర్ ఓ, అంబేద్కర్ జిల్లా మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులపై ప్రధాన కార్యదర్శి ప్రతీ వారం సమీక్షిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు ప్రతీ నెలా రంపచోడవరం, చింతూరు డివిజన్లలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. గ్రామ సచివాలయం సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి నియోజక వర్గాల వారీగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షిస్తారని జిల్లా అధికారులు ఆమేరకు సన్నద్ధం కావాలన్నారు.

స్పందన 13 అర్జీలు: స్పందనలో 135 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, విద్యుత్తు " నడుపాయాలు, వ్యక్తి గత సమస్యలు, ఉపాధి అవకాశాలు, భూ సమస్యలు, కళాశాలలు, పాఠశాలలు ప్రవేశాలకు అర్జీలు సమర్పించారు. హుకుంపేట మండలం కంగారు పుట్టు గ్రామానికి సీసీ రోడ్లు, డ్రైనేజిలు మంజూరు చేయాలని కొర్రా అప్పారావు అర్జీని సమర్పించారు. పాడేరు మండలం చింతల పీధి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంభాన్ని తొలగించాలని కొమ్ము నురేష్ బాబు వినతి పత్రం అందజేసారు. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయతీ దెదురు పల్లి గ్రామం నుండి తామరా పల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని ఉబల గరువు గ్రామస్తుడు వంతాల లక్ష్మణ రావు కోరారు. దుంబ్రిగుడ మండలం సర్రాయి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రమాద కరంగా ఉండని కొత్త భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు పి. భగవతి, ఎం. ముద్దుల కృష్ణ తదితరులు ఫిర్యాదు చేసారు.) జి.కె. వీధి మండలం దేవరపల్లి పంచాయతీ చేలుగురాతిబంద గ్రామస్తులు లకే బాబూరావు, లకే ప్రసాదు తీములు బంద జంక్షన్ నుండి చేలుగురాతి బంద గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని కోరారు.

జి. మాడుగుల మండలం బొయితిలి పంచాయతీ మద్దిగరువు గ్రామస్తులు సి.హెచ్. చంటి, కె. లత తదితరులు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. పెదబయలు మండలం జామిగుడ పంచాయతీ పిట్టల బొర గ్రామం నుండి చింతల పీధి గ్రామం వరకు మట్టిరోడ్డు నిర్మించాలని గిన్సిల కోటి ఎంపిటిసి గడుతూరు నర్మల కోరారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ. కొండల రావు, ఇ ఇ, డి. వి. ఆర్. రాజు, పంచాయతీ రాజ్ ఇ. ఇ, టి. కొండయ్య పడాల్, రహదారులు భవనాల శాఖ ఇ. ఇ బాల సుందరబాబు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ. ఇ. లీలా క్రిష్ణ, డిపి ఓ కొండల రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, పాడేరు తాహిశీల్దార్ త్రినాథరావు నాయుడు, హుకుంపేట తహశీల్దార్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ లైన్ సేవలకు అభ్యర్థుల ఎంపిక

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కేంద్ర మహిళా శిశు మంత్రిత్వ శాఖ నిర్దయం మేరకు ప్రస్తుతం చైల్డ్ లైన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న చైల్డ్ లైన్ 1098 సేవలను ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ 112 తో అనుసంధానం చేస్తూ 2023-24 సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగపు ఆధ్వర్యంలో (బాలల పరిరక్షణ విభాగంలో) చైల్డ్ లైన్ సేవలు కొనసాగే విధముగా నిర్ధయం తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా 07-07-2023 నాటికి ఇన్సారోజులుగా చైల్డ్ లైన్ 1098 సేవలను అందిస్తున్న - చైల్డ్ లైన్ ఇండియా ఫౌండేషన్ మరియు అనుబంధ స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ముగియనున్నది. 08-07-2023 నుండి రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి పర్యవేక్షణలో, మహిళా శిశు సంక్షేమ శాఖ నందు చైల్డ్ లైన్ సేవలు కొనసాగనున్నాయి. ఈ విషయమై చైల్డ్ లైన్ సేవలకు అంతరాయం కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా ప్రస్తుతం చైల్డ్ లైన్ నందు పనిచేస్తున్న సిబ్బంది నుండి , అర్హత మరియు అనుభవం కలిగిన అభ్యర్థులను ఇంటర్వ్యూ ద్వారా తాత్కాలిక ప్రాతిపదికన ఎంపిక చేయడం జరిగింది.

శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా జిల్లాలో జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి అనుసంధానంగా చైల్డ్లైన్ సేవలను ప్రారంభించారు. ఇందులో భాగంగా చైల్డ్ హెల్ప్లైన్పై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా బాలల పరిరక్షణ, హక్కులను ఆటంకం కలిగించినా, ఎవరైనా బాలలను శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధించినా, చిన్న తనంలో బాల్యవివాహాలు చేస్తున్నట్లు తెలిసినా, బాలల అక్రమ రవాణాకు గురవుతున్నట్లు తెలిసినా, బాలలతో భిక్షాటన చేస్తున్నట్లు చూసినా, బాల కార్మికులుగా పని చేస్తున్నట్లు గమనించినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ ఉచిత నెంబర్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.ప్రవీణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జంగా సంతోష కుమారి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకటరావు, ప్రాజెక్టు కోఆర్డినేటర్-చైల్డ్ హెల్ప్లైన్ బి.శ్రీనివాస రావు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సత్యనారాయణ, రవికుమార్, క్రాంతిలాల్, వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

పంచాంగం

శనివారం 08-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : బ. షష్టి తె. 03.10
నక్షత్రం : పూర్వాభాద్ర రా. 02.02
వర్జ్యం : ఉ. 09.54 ల 11.24

పౌర హక్కుల దినోత్సవం తప్పక నిర్వహించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ప్రతి మండలంలో పౌర హక్కుల దినోత్సవం తప్పక నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ హక్కుల బాధితులకు నష్టపరిహారం పూర్తిగా చెల్లించనిదనుకు సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ హక్కుల ఉల్లంఘన కేసులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ నుండి జూన్ వరకు కేసుల పరిష్కారం, కొత్తగా నమోదైన కేసులను గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన సమీక్షించారు. లీగల్ ఓపినియన్ అంశాలను తక్షణం పూర్తి చేయాలన్నారు. కుల ధృవీకరణ పత్రాల పై వచ్చిన చార్జిషీట్లను వేగంగా పూర్తి చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలను సమీక్షించారు. జిల్లాలో నిఘా ఏర్పాటు చేసి ఎస్సీ ఎస్టీలపై ఎటువంటి హక్కుల ఉల్లంఘనను జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పోలీసు సూపరింటెండెంట్ మురళీకృష్ణ, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డిఆర్ఓ వెంకటరమణ, అనకాపల్లి సర్బిపట్టం అర్జీవోలు చిన్ని కృష్ణ, జయరాం, డీఎస్పీలు మహేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు కే. అప్పారావు, ఎం. అప్పలరాజు, ఆర్. మధు బాబు, ఎం. ఈశ్వరరావు, జి మరియమ్మ, డిపిఓ శిరీష రాణి, హార్టికల్చర్ ఏడి ప్రభాకర్ రావు, డిఎపిఆర్ఓ ఇంద్రావతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కె.వి. రమణ, బి. అప్పారావు, జే. తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

(మొదటి పేజీ తరువాయిలు)

ఫలక్‌నుమా రైలుకు అగ్నిప్రమాదం

ఎస్ 4, ఎస్ 5, ఎస్ 6 కోచ్ లు పూర్తి మంటల్లో కాలిపోయాయి. ఇతర బోగీలకు వ్యాపించకుండా మధ్యన ఉండే లింకు తొలిగించారు. ప్రత్యక్షంగా ఈ ఘటన చూసిన ప్రయాణీకులు భీతావహులయ్యారు.

అధికారుల నిర్లక్ష్యం : ఉదయం 10.20 నిమిషాలకు చిట్యాల దాటి సికింద్రాబాద్ వైపు వస్తున్న సమయంలో ఒక్క సారిగా ఎస్ 3 లో మంటలు చెలరేగాయి. ఈ రైలులో సికింద్రాబాద్ కు నిత్యం రాకపోకలు సాగించే వారు రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణం చేస్తారు. వీరిని టీసీలు కూడా పట్టించుకోరు. ఇప్పుడు దహనం అయిన మూడు బోగీలు ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి ఎక్కువ సంఖ్యలో రిజర్వ్ చేస్తున్న ప్రయాణీకులు ఉంటారు.

ఒక వ్యక్తి కోచ్ లో మొబైల్ ఛార్జింగ్ పాయింట్ వద్ద సిగారెట్ తాగుండటంతో రైలు వేగానికి ఆ నిప్పులు పక్కనే ఛార్జింగ్ బోర్డు పైన పడి షార్ట్ సర్క్యూట్ అయి మంటలు వ్యాపించాయని ప్రయాణీకులు చెబుతున్నారు. ప్రయాణీకులే ఒకరికి ఒకరు సాయం చేసుకుంటూ రైలు దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. రోడ్డు ద్వారా ఆ ప్రాంతానికి పైరింజన్లు వెంటనే చేరుకోవే అవకాశం లేదు.

పలు రైళ్ల ఆలస్యం : ఉదయం సమయం కావటంతో ప్రయాణీకులు అప్రమత్తం అయ్యారు. ఇటువంటి ప్రమాదాలు రాత్రి వేళ జరిగి ఉంటే పరిస్థితి ఘోరంగా ఉండేదని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో ఒడిశా లో జరిగిన రైలు ప్రమాద ఘటనను ఇంకా ఎవరూ మర్చి పోలేదు. రైళ్లలో నిరంతరం గస్తీ ఉంటుంది.

ఫలక్ నుమా వంటి సూపర్ ఫాస్ట్ రైళ్లలో రిజర్వేషన్ బోగీల్లో టికెట్ లేని ప్రయాణీకులకు అనుమతి ఉండదు, కానీ టికెట్ లేని వారు సైతం రిజర్వేషన్ కోచ్ ల్లో ప్రయాణం చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ప్రమాదానికి కారణాల పైన రైల్వే అధికారులు విచారణ చేస్తున్నారు. ప్రయాణీకులు అందరు సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. అగ్ని ప్రమాదంలో కోచ్ లు దహనం కావటంతో ఈ మార్గంలో సికింద్రాబాద్ కు వచ్చే రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.

డిజైన్ థింకింగ్ సదస్సు ప్రారంభించిన కేంద్రమంత్రి

ఆదర్శనీయమన్నారు.

డిఆర్డిఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వై.శ్రీనివాస రావు మాట్లాడుతూ ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ నేడు ఎంతో అవసరమన్నారు. సాధారణ విషయాలకు భిన్నంగా సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు జరపాలని సూచించారు. ఆలోచన నుంచి ఆచరణలో చూపే వరకు అనేక సవాళ్లు ఎదురవుతాయన్నారు. వీటిపై నిరంతరం మేధోచర్చలు జరిగితే పరిష్కారాలను చూపడం పిలవుతుందన్నారు. సృజనాత్మక పరిశోధనలను నిరంతరం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. 2047 నాటికి భారత దేశం కొన్ని రంగాలలో తనకంటూ ఒక గుర్తింపును సంపాదించుకునే దిశగా పనిచేస్తోందన్నారు. ఇటీవల తాను హాజరైన సాంకేతిక ఆవిష్కరణల పోటీలో 22 సంవత్సరాల యువకుడు అభివృద్ధి చేసిన సాంకేతికతను వివరిస్తూ దీని రూపకల్పనలో ఉన్న అనేక సూక్ష్మ అంశాలు, విభిన్న శాస్త్రాలపై అవగాహన అవశ్యకతను వివరించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సుస్థిర పరిస్థితులను అభివృద్ధి చేయడం ఎంతో అవసరమన్నారు.టెక్నాలజీకి అనుగుణంగా మన నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడం నిరంతరం జరగాలన్నారు. నేడు డిగ్రీలు కొలమానం కావని, నైపుణ్యాలు కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు.నిరంతర అభ్యాసకులుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. నేటి తరానికి నిజమైన సంపదగా జ్ఞానం నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.ఎస్ జగన్ మోహన రెడ్డి విశ్వసిస్తూ నవ్య ఆలోచనలతో పనిచేసే విశ్వవిద్యాలయాలకు ఎంతో సహకారం అందిస్తున్నారన్నారు. విలువలను నిలుపుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. మనచుట్టూ ఉన్న సమస్యలే మనకు అవకాశాలు సృష్టిస్తాయని, వీటిని పరిశోధన అంశాలుగా మార్చుకోవాలని సూచించారు. ఏయూలో ఏర్పాటవుతున్న ఇంటిగ్రేటెడ్ స్టార్టప్ వ్యవస్థ దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలుస్తుందన్నారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ మానవ జీవితంలో డిజైన్ థింకింగ్ భాగంగా మారిపోతోందన్నారు. ఆవిష్కరణల వెనుక అనేక సవాళ్లు ఉంటాయన్నారు. సమస్యను అర్థం చేసుకుంటే పరిష్కారాన్ని అణ్వేషించడం సులభమవుతుందన్నారు.

ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ సంపూర్ణ విధానం అవలంభించడం అవసరమన్నారు. డిజైన్ థింకింగ్ ప్రాధాన్యతను వివరించారు.

సదస్సు కన్వీనర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ సదస్సుకు 20 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరు కావడం జరిగిందన్నారు. 452 పరిశోధన పత్రాలను సదస్సులో చర్చించడం జరుగుతుందన్నారు. 60 సెషన్స్గా విభజించి, 40 శాస్త్ర అంశాలపై చర్చలు ఉంటాయన్నారు. సదస్సుకు రెండు వేల మందికిపైగా ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు.

ఈఎన్ఎస్ ఈఎన్ఎస్ టెక్ సొల్యూషన్స్ ఫౌండర్ డైరెక్టర్ సాయిరాం బొల్లాప్రగడ మాట్లాడుతూ వాస్తవిక సమాజ సమస్యలకు పరిష్కారాలను చూపడం ఎంతో అవసరమన్నారు. డిజైన్ థింకింగ్ ప్రాధాన్యత వివరించారు.

ది టెక్ ఇంటర్స్ సంస్థ డైరెక్టర్ మహేష్ రభేజ మాట్లాడుతూ సాంకేతికలు శరవేగంగా మార్పు చెందుతున్న నేపథ్యంలో యువత ఒక సందిగ్ధతకు లోనవుతున్నారన్నారు.

సదస్సులో ఇస్రో శాస్త్రవేత్త మూర్తి రేమెళ్ల, జపిఆర్ వైర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఏయూ అహాబ్ సిఈటి రవి ఈశ్వరరావు, రవి సరిపల్లి తదితరులు ప్రసంగించారు. అనంతరం సదస్సు ప్రత్యేక సంచికను డిఆర్డిఓ డైరెక్టర్ జనరల్ వై.శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

సదస్సులో ప్రిన్సిపాల్స్, డీన్లు, అధికారులు, అచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీజేసీకి విశ్వవాప్త గుర్తింపు : వైవి.సుబ్బారెడ్డి

ఆదరణ పొందుతున్నాయని చెప్పారు. హిందీ, తమిళం, కన్నడ భాషలకు ఆయా కేంద్రాల్లో స్థానికులు పరిస్థితులకు అనుగుణంగా భక్తులను ఆకట్టుకునేలా కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి కూడా మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

టీటీడీ ఈవో, ఎస్వీబీసీ ఎండి శ్రీ ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్య కృషితో ఛానల్ ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. టీటీడీ సంస్థలతోపాటు సంస్కృత విశ్వవిద్యాలయంలోని పండితులు, ప్రవచనకర్తలు, మేధావులను అనుసంధానం చేసి చక్కటి కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. జిల్లా 3వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీమద్ భాగవతం ప్రవచనానికి విశేషమైన స్పందన వస్తోందని, యూట్యూబ్తోపాటు ఛానల్ ద్వారా ప్రసంచవ్యాప్తంగా కోట్లాది మంది ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారని చెప్పారు. భక్తితోపాటు సమాజంలో మంచిని పెంపొందించడానికి జరుగుతున్న కృషిని భవిష్యత్తులో మరింతగా ముందుకు తీసుకుపోవడానికి ఛానల్ ఉద్యోగులు పని చేయాలని పిలుపునిచ్చారు.

ఎస్వీబీసీ వైర్మన్ శ్రీ సాయికృష్ణ యాచేంద్ర మాట్లాడుతూ ఉద్యోగులు భక్తిమార్గంలో ఛానలను ప్రగతిపథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ఎస్వీబీసీ సిఈవో శ్రీ షణ్ముఖకుమార్ వార్షిక నివేదికను చదివి వినిపించారు. రాబోయే రోజుల్లో రూపొందించనున్న కార్యక్రమాలను వివరించారు.

వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన వివిధ క్రీడాపోటీల విజేతలకు టీటీడీ వైర్మన్, ఈవో బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బోర్డులు సభ్యులు శ్రీ నందకుమార్, టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి, ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబీసీ బోర్డు సభ్యురాలు శ్రీమతి వనంత కవిత, సలహాదారు శ్రీ నాగదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

షర్మిల రాకతో మారిన జగన్ షెడ్యూల్

సమాచారం. ప్రతి ఏడాది ముందుగానే వైఎస్ ఘాట్కు చేరుకునే జగన్.. ఈసారి మాత్రం శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఇడుపులపాయకు రానున్నారు. అనంతపురం జిల్లా, కల్యాణదుర్గం పర్యటన ముగించుకుని ఇడుపులపాయ వెళ్లి వైఎస్కు నివాళులర్పించనున్నారు. మరోవైపు వైఎస్ జయంతి సందర్భంగా కుటుంబసభ్యులంతా కలిసి ఇడుపులపాయలో నివాళులర్పించడం ఆనవాయితీగా వస్తోంది. జగన్, షర్మిల మధ్య గత విభేధాలు ఉన్నప్పటికీ గతేడాది నుంచి ఇద్దరూ తన తల్లితో కలిసి ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఎన్ని కార్యక్రమాలు ఉన్నా జగన్ ఉదయాన్నే వైఎస్ ఘాట్కు వచ్చేవారు. అయితే ఈసారి షర్మిలతో విభేధాల కారణంగా ఆనవాయితీకి జగన్ ఫుల్స్టాప్ పెట్టినట్లు కనిపిస్తోంది. రాజకీయంగా ఇద్దరి దారులు వేరైనందువల్లే జగన్ ఈసారి షర్మిల వెళ్లిపోయిన తర్వాతే ఇడుపులపాయ వస్తున్నారు. జగన్ మేనమామ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్నారు. మొత్తంగా ఈ వ్యవహారంతో జగన్, షర్మిల మధ్య విభేధాలు మరోసారి రచ్చ కెక్కాయి. తండ్రి జయంతి రోజున కూడా ఇద్దరూ కలవలేనంత గొడవలు వైఎస్ కుంటుంబంలో ఏం జరిగి ఉంటాయని అభిమానుల చర్చించుకుంటున్నారు.

శానిటరీ ఇన్స్పెక్టర్కు కమిషనర్ క్లాస్

కాలువలలోని వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఇంటింటికి చెత్త తరలించే వాహనాలు వస్తున్న ఇంకా చెత్త రోడ్డుపై ఎందుకు పడుతుందని ఆరా తీశారు. చెత్త రోడ్డుపై వేయకుండా చెత్త తరలించే వాహనానికి అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం సత్యం జంక్షన్ నుండి హెచ్.బి. కాలనీ మీదుగా వెంకోజాపాలెం వరకు 80 అడుగుల రోడ్డును అభివృద్ధి పరిచేందుకు జివిఎంసి ప్రధాన ఇంజనీరు, పట్టణ పరిశాలిక అధికారులతో కలసి పరిశీలించారు.

ఈ పర్యటనలో జివిఎంసి ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమిషనర్ శివప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు, ఇతర ప్రజా ఆరోగ్యపు అధికారులు, వార్డ్ సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రూ.2వేల నోట్ల మార్పిడి ఘటన.. సీఐతో సహ 4గురు అరెస్ట్ : సీపీ

తెలుసుకున్న కొల్లి శ్రీను, శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. "ఒప్పందం కుదిరాక, స్వర్ణలత డ్రైవర్లు శ్యామ్సుందర్, శ్రీను కలిసి సూరిని కొట్టారు. టాస్క్ఫోర్స్కు చెబితే మొత్తం సొమ్ము పోతుందని బెదిరించారు. కమీషన్ ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులు డీసీసీని కలిసి ఫిర్యాదు చేయడంతో వ్యవహారం బయటపడింది. సూరిని ఏ1గా చేర్చాం. సీఐ స్వర్ణలతను ఏ4గా కేసు నమోదు చేశాం. మరింత లోతుగా దర్యాప్తు జరుగుతోంది" అని సీపీ వెల్లడించారు. సెప్టెంబరు నెలాఖరు వరకు నోట్లు మార్చుకునే అవకాశం ఉన్నట్లు సీపీ త్రివిక్రమ వర్మ గుర్తు చేశారు. దయచేసి మధ్యవర్తుల మాట నమ్మవద్దని కోరారు.

విశాఖ సమాచారమ్

శనివారం 08-07-2023

ఉమ్మడి పౌర చట్టం

మతాలకు అతీతంగా...
రాష్ట్రాలకు అతీతంగా...
దేశమంతా ఒకే చట్టం అమలు...
యూనిఫామ్ సివిల్ కోడ్.
ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్)
ఇక మేనరికం వివాహాలపై నిషేధమేనా.?
ఉమ్మడి పౌర స్మృతి అమలైతే పెళ్లి, విడాకులు, ఆస్తి పంపకాలపై... ఎలాంటి ప్రభావం పడుతుంది.
ఇప్పుడు దేశమంతా చర్చ...
ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్) చుట్టూ ఎన్నో ఆసక్తికర ప్రశ్నలు.?
ఈ చట్టం అమలు చేయడంలో సాధ్యా సాధ్యా లేమిటి...?
ఈ చట్టం వస్తే ఏం జరుగుతుంది.
సగటు భారతీయుడి మీద ఈ చట్టం ఏ ప్రభావాము.
భారతదేశంలోని పౌరుల వివాహాలు, విడాకులు, ఆస్తి పంపకాలు.. ఇలా అన్నింటి మీద ఈ చట్టం ప్రభావం.
యూసీసీ వస్తే రద్దు అవడానికి అవకాశమున్న చట్టాలు.
హిందూ వివాహ చట్టం, హిందూ వారసత్వ చట్టం, హిందూ మైనార్టీ అండ్ గార్జియన్షిప్ యాక్ట్, హిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ యాక్ట్. భారతీయ క్రైస్తవ వివాహ చట్టం, భారత విడాకుల చట్టం, పార్సీ వివాహ, విడాకుల చట్టం, షరియా చట్టాలు (ముస్లిం పర్సనల్ లా (షరియత్). అప్లికేషన్ ఆఫ్ చట్టం (గోవా, కశ్మీర్ తప్ప) డిజ్యూషన్ ఆఫ్ ముస్లిం మేరేజ్ యాక్ట్ (గోవా, కశ్మీర్ తప్ప), ది ముస్లిం విమెన్ ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ మేరేజ్ యాక్ట్ (త్రిపుల్ తలాక్ చట్టం). ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మారేజ్ యాక్ట్. కేథలిక్కుల కేనన్ లా. ఈశాన్య రాష్ట్రాల సంప్రదాయ చట్టాలు... కశ్మీర్ సంప్రదాయ చట్టాలు. మతాలకు... రాష్ట్రాలకు ఒకే రకమైన చట్టాలు భారతదేశంలో లేవు.
పెళ్లి, విడాకులు, ఆస్తి హక్కు, ఆస్తి పంపకాలు, విడాకులు తరువాత భరణం, రెండో పెళ్లి, దత్తత, వీలునామా, అడవాళ్లకు ఆస్తి హక్కు... మారే అవకాశం ఉందా. ?
హిందువులకు ఒక రకం చట్టం. ముస్లింలకు ఒక రకం చట్టం... క్రైస్తవులకు ఒక రకం చట్టం... ఆదివాసీలకు ఒక రకం చట్టం...
మతాల వారీగా, రాష్ట్రాల వారీగా, వేర్వేరు చట్టాలు ఉన్నాయి.
ఉదాహరణకు గుజరాత్ ముస్లిం చట్టాలు. తమిళనాడు ముస్లిం చట్టాలు ఒకే విధంగా లేవు.
పంజాబ్ హిందూ చట్టాల్లో, కేరళ హిందూ చట్టాల్లో, ఆస్తి పంపకాలలో విధానాల్లో తేడాలు.
మణిపూర్ ఆదివాసీ గోవా క్రైస్తవుల పెళ్లి చట్టాలు వేర్వేరు.
రాష్ట్రాలకూ. మతాలకూ అతీతంగా వేర్వేరుగా చట్టాలు ఉన్నాయి.
ఒకటే చట్టాన్ని దేశమంతా తీసుకురావడం వలన దేశంలో మత, కుల, లింగ వివక్ష లేకుండా అందరికీ ఒకటే న్యాయం వర్తిస్తుంది.
బ్రిటిష్ గవర్నర్ జనరల్ వారన్ హేస్టింగ్స్ పరిపాలనలో బెంగాల్‌కు చెందిన కొందరు బ్రాహ్మణ పండితుల చేత మొదటిసారి హిందూ చట్టాలు రాయించారు.
1946-47 ప్రాంతాల్లో బీఎన్ రావు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వంటి వారు...
కొత్త హిందూ కోడ్ బిల్లు డ్రాఫ్టులు తెచ్చారు.
భారతదేశంలో హిందూ చట్టాలను తర్వాత ప్రభుత్వాలు క్రమంగా మారుస్తూ వచ్చాయి.
చట్టాలలో కుల వివక్ష... స్త్రీ వివక్షకు... వ్యతిరేకంగా చట్టాలను మార్చుకుంటూ వచ్చారు.
ప్రస్తుతం ఉన్న చట్టాలు మత గ్రంథాల నుంచి తీసుకుని ప్రస్తుత పరిస్థితులకు ఉపయోగిస్తున్నారు.
హిందూ సంప్రదాయాలతో హిందూ కోడ్ బిల్ చట్టం.
మనుధర్మ శాస్త్రం... పరాశర ధర్మశాస్త్రం... యాజ్ఞవల్క్య ధర్మశాస్త్రం... సంస్కరించి హిందూ ఆస్తి చట్టం.
తర్వాత విడాకులు, భరణం, స్త్రీలకు ఆస్తి హక్కు వంటివి చేర్చారు.
ముస్లిం చట్టాల మూలాలు వారి సంప్రదాయ షరియా సంస్కరించి ముస్లిం చట్టాలు ఉంటాయి...
కేథలిక్ చర్చ అదేశాల సంస్కరించి ఇతర క్రైస్తవ సంప్రదాయాలను సంస్కరించి క్రైస్తవ చట్టాలు ఉన్నాయి.
ఆదివాసీలకు వారి వారి సంప్రదాయాలు వర్తిస్తాయి. హిందువులు ఒకటి కంటే ఎక్కువ పెళ్లిళ్లు, తరువాత నిషేధం విధించారు.
కట్టుం మీద ఆంక్షలు లేవు... ఆ తరువాత చట్టం తీసుకొచ్చారు. విడాకుల తరువాత భరణం... ఆడపిల్లకు ఆస్తిలో హక్కు.
బౌద్ధులు... జైనులు... సిక్కులకు హిందూ చట్టాలు వర్తిస్తాయి.
మతాలకు అతీతంగా... రాష్ట్రాలకు అతీతంగా... దేశమంతా ఒకే చట్టం అమలు...
హిందూ చట్టాల్లో మారే అవకాశాలు...? ఉత్తర భారతంలో మేనరికాలు తప్పు. దక్షిణ భారతదేశంలో తప్పు లేదు.
పంజాబ్ పరిసర ప్రాంతాల్లో అన్న చనిపోతే అప్పుడు అన్న భార్యను సోదరుడి వరుస అయ్యే వారు చేసుకోవడం... అనేక నిబంధనలు ఉన్నాయి.
కూతుళ్లతో పాటూ భార్యకూ ఆస్తిలో వాటా (ఇప్పటి వరకూ వారసత్వ ఆస్తిలో భార్యకు వాటా లేదు).
హిందూ ఉమ్మడి కుటుంబాల వ్యాపార హక్కులు... పన్ను వెసులుబాట్లు.
ముస్లిం చట్టాల్లో మారే అవకాశాలు.
ఒకటే పెళ్లికి అనుమతించడం. పెళ్లి కూతురికి ఇచ్చే బహుమానం. విడాకుల తరువాత భరణం. ఆస్తి పంపకాలు. దత్తత స్వీకార హక్కు. ఆదివాసీల్లో మారే అవకాశాలు..
ఈశాన్య రాష్ట్రాల ఆదివాసీల్లో... ఇంటి పెద్దగా ఆడవారే ఉంటారు... ఆడవారి నుంచి కూతుళ్లకు ఆస్తి... మగవారికి ఆస్తి హక్కు ఉండదు.

డిజిటల్ మీడియా రైట్స్.
ఇట్టిపై ఇట్టిపై రైట్స్ యొక్క టెండరు నోటీసులుగల సమాచారం మా వెబ్‌సైట్ www.eprocurement.gov.in నందు మరియు వెబ్‌సైట్ www.scsr.indianrailways.gov.in నందు మరియు

PUB/0729

ఈ-టెండరు నోటీస్

దిగువ పంతకం చేసిన దిగువ తెలిపిన పనుల కొరకు ఎలక్ట్రానిక్ పద్ధతిలో టెండర్లు ఆహ్వానిస్తున్నాము.

మ.నెం.1. టెండరు నోటీస్ నెం. : జి/ఇ.29-టిఎన్‌టి-ఎల్‌ఎన్‌టి-08-23-24 తేది : 03-07-2023. టెండరు నెం. జి/ఇ.29-టిఎన్‌టి-ఎల్‌ఎన్‌టి-08-23-24. పని పేరు : 1) విజయనగర డివిజన్ : అబ్బన్నపాలెం స్టేషన్ పరిధిలో క్రింద విజయనగర డివిజన్ యొక్క తూర్పు భాగంలోని ఎస్.కోట, పైనాపిల్, తుని, సెకిలి, ఎస్.ఆర్.పి, పిటిపి & నరేడి (మరియు స్టేషన్లు) పర్యవేక్షణ పరిధిలో ఉన్నటువంటి కొమాచోకలి మార్పులు మరియు చేర్పులు 2) విజయనగర డివిజన్ : అబ్బన్నపాలెం స్టేషన్ పరిధిలో క్రింద (అణుచంగి) కిమిడి(సర్వ) జమిడి పాలెంలో పైనాపిల్ (మధ్య-1) వద్ద క్రాసింగ్ వారిగీసిన మరియు సెకిలి, ఎస్.ఆర్.పి, పిటిపి, పైనాపిల్, తుని మరియు నరేడి (మరియు స్టేషన్లు) వద్ద షెడ్యూలింగ్‌లు ఉపకరణములను అణుకువ పనులు. 3) విజయనగర డివిజన్ : ఎస్.ఎర్‌డబ్ల్యు / ఎలక్ట్రిఫికేషన్ విభాగం పరిధిలో ఉన్న ఎలక్ట్రికల్ & లోకో వర్క్‌షాప్ వద్ద బదిలీగా పూసుకుని, స్థిరం, విద్యాగారం కొరకు (13.0x15.5=188.50 చ.మీ.) స్థిరమయిన మార్పులతో కొరకు (13.0x15.5=188.50 చ.మీ.) స్థిరమయిన మార్పులతో కొరకు (10x10=100 చ.మీ.) వర్కుషాప్ మరియు వెయిలింగ్ షెడ్ (20x10=200 చ.మీ.) నిర్మాణం. అంచనా విలువ (రూ.): 2,25,47,276/- బిడ్ సెక్యూరిటీ (ధరావతు) (రూ.): 2,62,700/- పూర్తి చేయు కాలము: 12 నెలలు. మూసివేయు తేదీ మరియు సమయం : 27-07-2023 గం. 15:00లకు

మ.నెం.2. టెండరు నోటీస్ నెం. : జి/ఇ.29-టిఎన్‌టి-టిఎన్‌టిఎల్-09-23-24 తేది : 03-07-2023. టెండరు నెం. జి/ఇ.29-టిఎన్‌టి-టిఎన్‌టిఎల్-09-23-24. పని పేరు : 1) విజయనగర డివిజన్- విజయనగర డివిజన్ యందు ఎఆర్‌ఎమ్ పథకం క్రింద 9 స్ట్రక్చర్లకు వద్ద 23 ఎస్ఎల్‌లెగ్గరు స్ట్రక్చర్లోపాలుపుకు నిర్మాణం చేయు సందర్భంగా కొమాచోకలి మార్పులు మరియు చేర్పులు. 2) విజయనగర డివిజన్- (మగుమ్మ అప్రయాస్) (పి-II) విజయనగర డివిజన్ యందు ఎఆర్‌ఎమ్ పథకం క్రింద 14 స్ట్రక్చర్లలో 28 లగ్జలు నిర్మాణం చేయు సందర్భంగా కొమాచోకలి మార్పులు మరియు చేర్పులు. అంచనా విలువ (రూ.): 84,65,590/- బిడ్ సెక్యూరిటీ (ధరావతు) (రూ.): 1,69,300/- పూర్తి చేయు కాలము: 12 నెలలు. మూసివేయు తేదీ మరియు సమయం : 27-07-2023 గం. 15:00లకు

మ.నెం.3. టెండరు నోటీస్ నెం. : జి/ఇ.29-టిఎన్‌టి-టిఎన్‌టిఎల్-11-23-24 తేది : 03-07-2023. టెండరు నెం. జి/ఇ.29-టిఎన్‌టి-టిఎన్‌టిఎల్-11-23-24. పని పేరు : 1) విజయనగర డివిజన్ : అబ్బన్నపాలెం స్టేషన్ పరిధిలో క్రింద విజయనగర డివిజన్ యొక్క దక్షిణ విజయనగర భాగంలో ఎస్కేలు మరియు కీటింగ్ (రెండు స్టేషన్లు) వద్ద కీటింగ్ స్విచ్చర్ నిర్మాణం సందర్భంగా కొమాచోకలి మార్పులు మరియు చేర్పులు. 2) విజయనగర డివిజన్ : అబ్బన్నపాలెం స్టేషన్ (ఎలమంచిలి) క్రింద విజయనగర డివిజన్ యొక్క దక్షిణ భాగంలో ఎకెలాం మరియు కీటింగ్ (రెండు స్టేషన్లు) వద్ద షెడ్యూలింగ్ ఉపకరణములను అణుకువ పనులు. 3) విజయనగర డివిజన్ ఎస్.ఎర్‌డబ్ల్యు / ఎలక్ట్రిఫికేషన్ విభాగం పరిధిలో ఉన్న ఎలక్ట్రికల్ & లోకో వర్క్‌షాప్ వద్ద బదిలీగా పూసుకుని, స్థిరం, విద్యాగారం కొరకు (13.0x15.5=188.50 చ.మీ.) స్థిరమయిన మార్పులతో కొరకు (10x10=100 చ.మీ.) వర్కుషాప్ మరియు వెయిలింగ్ షెడ్ (20x10=200 చ.మీ.) నిర్మాణం. అంచనా విలువ (రూ.): 63,95,163/- బిడ్ సెక్యూరిటీ (ధరావతు) (రూ.): 1,27,900/- పూర్తి చేయు కాలము: 12 నెలలు. మూసివేయు తేదీ మరియు సమయం : 28-07-2023 గం. 15:00లకు

మ.నెం.4. టెండరు నోటీస్ నెం. : జి/ఇ.29-టిఎన్‌టి-టిఎన్‌టిఎల్-12-23-24 తేది : 03-07-2023. టెండరు నెం. జి/ఇ.29-టిఎన్‌టి-టిఎన్‌టిఎల్-12-23-24. పని పేరు : 1) విజయనగర డివిజన్: అబ్బన్నపాలెం స్టేషన్ పరిధిలో క్రింద జజిసిఎ-ఎంఎసిఇ సెక్షన్‌లో అణగనపల్లి, బదిలీగా మరియు తాడేపల్లి గూడెం స్టేషన్ వద్ద 12 అదుగుల వెడల్పు గల మూడు ఎఫ్‌ఓబి నిర్మాణం. 2) విజయనగర డివిజన్: అబ్బన్నపాలెం స్టేషన్ పరిధిలో క్రింద జజిసిఎ-ఎంఎసిఇ సెక్షన్‌లో సింగారాయపాలెం మరియు తెనాలి స్టేషన్ వద్ద 12 అదుగుల వెడల్పు గల మూడు ఎఫ్‌ఓబి నిర్మాణం. 3) విజయనగర డివిజన్: అబ్బన్నపాలెం స్టేషన్ పరిధిలో క్రింద జజిసిఎ-ఎంఎసిఇ సెక్షన్‌లో గుంటూరు, గుంటూరు, మరియు పట్టపు, గుడివాడ మరియు కైకలూరు స్టేషన్ వద్ద సిఓపి స్ట్రక్చర్ నిర్మాణం. అంచనా విలువ (రూ.): 48,06,560/- బిడ్ సెక్యూరిటీ (ధరావతు) (రూ.): 96,100/- పూర్తి చేయు కాలము: 12 నెలలు. మూసివేయు తేదీ మరియు సమయం : 31-07-2023 గం. 15:00లకు

మ.నెం. 1,2,3,4-టెండరు డాక్యుమెంట్ ఫీజు (రూ.): రేడు
మూసివేయు తేది : మ.నెం. 1&2 : 27-07-2023 గం. 15లకు ; మ.నెం. 3 : 28-07-2023 గం. 15లకు ; మ.నెం. 4 : 31-07-2023 గం. 15లకు.

ఎస్.కే. దీపజబల్ ఎఆర్‌టిఎం ఎంపానల్డ్/
A1037 టెండర్ పబ్లిసిటీ విజయవాడ

టెండరు పూరించు/సమర్పించు/అమ్మకపు/కొనుగోలు మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు బతుకుబాట చూపుతున్నాయి

మాడుగుల, (విశాఖ సమాచారమ్): ఒమ్మాలి సచివాలయంలో గడవ గడవకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు.
సీయం జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు సామాన్య ప్రజల బతుకులకు బాటలు చూపిస్తున్నాయని ఆయన అన్నారు. గ్రామంలో పర్యటించిన మంత్రి గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాల వివరించారు, తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల చేత పరిష్కారం చేయించారు. గ్రామంలో భర్త చనిపోయి ఆరు సంవత్సరాల నుండి ఏంధనం అందుకోలేకపోతున్న మహిళా సమస్యను గుర్తించి వెనువెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయం పరిధిలోని ప్రజలకు 20 రకాలైన సంక్షేమ పథకాల ద్వారా లి?15,31,57,908 కోట్ల రూపాయలని లబ్ది చేకూర్చమని వివరించారు. ఆదేవిధంగా 101 మంది లబ్ధిదారులకు లి?1.81 కోట్లలి రూపాయలతో జగనన్న ఇల్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. సుమారు లి?2 కోట్లలి పైచిలుకు ఖర్చుతో ప్రతి ఇంటికీ పైపు లైనవేసి కుళాయిల ద్వారా మంచి నీటిని అందించేందుకు సకాలం సిద్ధం చేశామని తెలిపారు. సి.సి రోడ్డు, డ్రైనేజ్ మరమత్తులు కొరకు లి?20 లక్షల రూపాయలలి మంజూరు చేశారు. బొద్దపు కల్లల నుండి పంటపొలాలకు వెళ్ళే ఓమ్మాలి రేవు దగ్గర దారి మార్గాన్ని పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 17.66 లక్షల రూపాయలతోను , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లి?47.58 లక్షల రూపాయలతోనుల చేపట్టిన నాడు -నేడు అభివృద్ధి పనుల శిలాఫలకన్ని ఆవిష్కరించారు. గ్రామంలో అనంతరం విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ అందరం సాదారణ కుటుంబాలకు చెందినవారమని ఇష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలనిన హిత బోధ చేసి , పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి చిన్నారులతో కాలక్షేపం చేశారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి వారిని ఆశీర్వదించారు.

డిజిటల్ మీడియా రైట్స్.
ఇట్టిపై ఇట్టిపై రైట్స్ యొక్క టెండరు నోటీసులుగల సమాచారం మా వెబ్‌సైట్ www.eprocurement.gov.in నందు మరియు

PUB/0734

నెం. డి/ఎన్‌జి.బెందరు నోటీస్/ 08/2023-24. తేది: 05-07-2023

భారత రాష్ట్రపతి తరుపున దిగువ పంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు తేది : 31.07.2023 గం. 15.30 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

మ.నెం. : 1. టెండరు నెం. & పని పేరు : ఎస్.ఎస్.టి-జజిసిఎ-ఎస్.ఎస్.టి-08-ఎస్.టి-2023-24. విజయనగరం డివిజన్ : తిరుపతి స్టేషన్ వద్ద ప్రస్తుతం గల ఐపీ ఆధారిత ఇంటిగ్రేటెడ్ ప్రయాణీకుల సమాచార వ్యవస్థను ఆర్‌డిఎస్/ఎస్ఎంఎస్/ టిపి/ 108/2019 ప్రకారం విజయర్ 0.0 ఐటీ ఎంటిడి.1 టెండర్ అధునాతనము. కోరిన బైట్ పూర్తి చేయు దృష్ట్యా, టెండరు విలువ రూ.పై. రూ. 1,67,01,833.57/- ధరావతుకు రూ. : 2,33,500/- సిబిడి రూ. : లేదు. పూర్తి చేయు కాలము: 12 నెలలు.

పిరదరం : మూసివేయు తేదీ మరియు సమయం. సమయం : గం. 15.30 లకు. తేది : 31-07-2023.

1) రిజిస్ట్రేషన్ పిరదరాలు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు బదిలు సరిగలు/ మార్పులు చేయదలిచినా తెలుపుతూకు కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిగా హామంతిస్తుంది.

డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ (ఎస్ & టి), విజయవాడ.

A1030

టెండరు పూరించు/సమర్పించు/అమ్మకపు/కొనుగోలు మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

తొందరపడి పరిశ్రమలు మూసివేయొద్దు

విజయనగరం: జిల్లాలో ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆయా పరిశ్రమల యాజమాన్యాలు తొందరపడి పరిశ్రమలను లాకౌట్ ప్రకటించవద్దని సూచించారు. వ్యాపారాల నిర్వహణలో ఒడిదుడుకులు వస్తుంటాయని వాటిని తట్టుకొని నిలబడాలని, నష్టాలు వచ్చినంత మాత్రాన వాటిని మూసివేయడం సరికాదన్నారు. గతంలో పొందిన లాభాల నుంచి నష్టాలను పూడ్చుకొని నిర్వహణను కొనసాగించాలని, వాటికి నష్టాలు వుంటే సహాయం అందించే విషయం పరిశీలిస్తామని యాజమాన్యాలు కొంత ఓపికతో వుండాలన్నారు. ఆయా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు అవసరమైతే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తామని చెప్పారు. జిల్లాపరిషత్ సమావేశానంతరం శు క్రవారం విజయనగరంలో మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు.
చెరకు రైతుకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు ఈ పంట పండించేందుకు ముందుకు రావడం లేదని కార్మాగార నిర్వహణకు అవసరమైన స్థాయిలో చెరకు అందుబాటులో లేని కారణంగానే భీమసింగి సహకార చక్కెర కార్మాగారం నిర్వహణ సాధ్యం కావడంలేదన్నారు. లక్షకు పైగా ఎకరాల్లో చెరకు పండించాల్సి వుండగా ప్రస్తుతం 20 వేల ఎకరాల్లోనే చెరకు పండిస్తున్నారని దీనితో కార్మాగారం నిర్వహణ సాధ్యం కాదన్నారు. ఇక్కడి కార్మాగారం మూసివేసినప్పటికీ ఇక్కడ పండించిన చెరకును సంకిలి చక్కెర కార్మాగారానికి తరలించి యీ ప్రాంతంలో చెరకు పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. సంకిలి చక్కెర కార్మాగారంలోనూ పంచదార ఉత్పత్తి గిట్టుబాటు కాకపోవడంతో తయారు చేయడంలేదని, దీనికి బదులుగా ఇథనాల్ తదితర ఉత్పత్తులకు చెరకును వినియోగించే పరిస్థితి వుందన్నారు. భీమసింగి చెరకు కార్మాగారాన్ని ఆధునీకరించాలని ప్రభుత్వం భావించినప్పటికీ ఈ కార్మాగారం పరిధిలోని రైతులు తమకు చెరకు పంట గిట్టుబాటుగా లేనందున పండించలేమని తెలియజేయడంతో దీనిపై ముందుకు వెళ్లలేదన్నారు. మీడియా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్ కూడా వున్నారు.

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం... ఎంపీపీ

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం కన్నూరు పంచాయతీ, పెదమూషిడివాడ పంచాయతీ లో శుక్రవారం ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం లో భాగంగా కన్నూరు, పెదముషిడివాడ పంచాయతీల లో ముఖ్య అతిథిగా.ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు పాల్గొని 11 రకాల సేవలు యూజర్ ఛార్జి లు లేకుండా ఉచితంగా కుల, ఆదాయ, జనన, మరణ, ఎఫ్ ఎం సి, ధ్రువీకరణ పత్రాలు, కొత్త రేషన్ కార్డ్, హౌస్ హోల్డ్ స్ప్లిట్టింగ్ మరియు అనేక సేవలలో దరఖాస్తు చేసుకున్న దరికాస్తుదారులకు ఎంపీపీ చేతుల మీదుగా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏ పేద కుటుంబం కూడా ప్రభుత్వ నుండి లబ్ది పొందకుండా ఉండకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమమే జగనన్న సురక్ష అని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ వంద శాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. గత టీడీపీ పాలనలో నాయకులు సంక్షేమ పథకాలు కోసం ప్రజలను తమ ఇళ్ల చుట్టూ తిప్పించుకుని వారిని నానా ఇబ్బందులు పెట్టి వారిని విమర్శించారు. జన్మభూమి కమిటీల చుట్టూ తిరుగుతూ ప్రభుత్వ కార్యాలయాల మెట్లు ఎక్కి కాళ్లు అరిగేలా తిరిగిన లబ్ధిదారులకు అరకురా పథకాలు సర్టిఫికెట్లు ఇచ్చేవారని. ప్రస్తుత ప్రభుత్వంలో వాలంటీర్లు మీ ఇంటి తలుపు తట్టి అమ్మ మీకు ఏం కావాలి అని అడిగి వారి దగ్గర కావలసిన సర్టిఫికెట్లు తీసుకొని అధికారుల సమక్షంలో సురక్ష క్యాంపు ల ద్వారా వివిధ రకాల సర్టిఫికెట్లు ఉచ్చితంగా అందించిన ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ జగనన్న సురక్ష ఇంచార్జి కోటన రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, కన్నూరు సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెదమూషిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, ఎంపీటీసీ అభ్యర్థి నందవరపు శ్రీను, మండల %జిజూ% కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు,పరవాడ ఎంపీడీవో హేమ సుందరరావు, పరవాడ ఎం.ఆర్.ఓ కనకరావు,పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, మడక సూరిబాబు, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ చల్ల కనకరావు, పెద్ద చెరువు వైస్ సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు గంతకోరు రవి, కలవలపల్లి సత్యనారాయణ, యలమర్తి బుజ్జి, వర్రి హరి, పైల పైడం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టులో రాహుల్ గాంధీకి చుక్కెదురు



గుజరాత్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి గుజరాత్ హైకోర్టులో చుక్కెదురైంది. పరువు నష్టం కేసులో రాహుల్‌కు స్టే ఇవ్వడానికి న్యాయస్థానం నిరాకరించింది. రెండు నెలల క్రితం దీనికి సంబంధించిన వివారణ పూర్తయింది. అయితే వెకేషన్ తర్వాత దీనిపై శుక్రవారం న్యాయస్థానం తీర్పు వెలువరించింది. రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ.. ఇది మళ్లీ సెషన్స్ కోర్టులో దీనికి సంబంధించి వినాలని, అక్కడే దీనిపై వివారణ జరిపించాలంటూ న్యాయస్థానం పేర్కొంది. కాగా పరువునష్టానికి సంబంధించిన కేసులో రెండేళ్లు జైలు శిక్ష విధిస్తూ గుజరాత్ మేజిస్ట్రేట్ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది.

అహ్మదాబాద్‌లో విశాఖ మేయర్ గొలగాని హెరిటేజ్ వాక్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న జి-20, అర్బన్-20 సదస్సులో విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి రెండో రోజూ పాల్గొన్నారు. అందులో భాగంగా జాతీయ, అంతర్జాతీయ మేయర్లతో కలిసి ఆమె అహ్మదాబాద్‌లో శుక్రవారం ఉదయం "హెరిటేజ్ వాక్"లో పాల్గొన్నారు. నడుచుకుంటూ వెళ్లి అక్కడి ఏడు చారిత్రాత్మక కట్టడాలు పరిశీలించారు. కనుపుర్ నారాయణ్ దెంపుల్, కవి దాల్పత్తం చౌక్, శాంతినాథ్ నిపూల్, తాంత్రల్ ని హవేలీ, అష్టపత్తి దేహర్వుర్, హర్‌కుర్వార్ శేతని మెన్షన్, జామా మసీదు విశేషాల్ని అహ్మదాబాద్ మేయర్ సమక్షంలో అక్కడి స్థానిక గైడ్ వీరందరికీ వివరించారు. అనంతరం సదస్సులో మేయర్ పాల్గొని సదస్సు ముఖ్యోద్దేశ్యాన్ని తెలుసుకున్నారని విశాఖలోని మేయర్ కార్యాలయ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించండి

విజయనగరం, జూలై 07 :మహిళాశిశు సంక్షేమంలో ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో నిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ ఆ శాఖ ప్రాంతీయ అధికారులకు సూచించారు.
ముఖ్యంగా అంగన్‌వాడీల ద్వారా మహిళలు, పిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మహిళాశిశు సంక్షేమశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చిన్నమ్మాదేవి శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మిని కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో అంగన్‌వాడీల నాడు-నేడు పనులు, కార్యకర్తల నియామకాలపై జిల్లా కలెక్టర్ ఆమెతో చర్చించారు.
అనంతరం జాయింట్ డైరక్టర్ తమ శాఖ సిబ్బందితో ఆన్ లైన్ సమావేశం నిర్వహించి నాడు-నేడు పనుల నిర్వహణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, ప్రిస్కూల్ అటెండెన్స్, స్పాట్ ఫీడింగ్ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశాల్లో ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు డైరక్టర్ శాంతకుమారి పాల్గొన్నారు.

అర్థరైటిస్ ఉంటే వ్యాయామం చేయవచ్చా..?

ప్రపంచవ్యాప్తంగా చాలా మంది అర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. కానీ చాలా తక్కువ మందికి మాత్రమే దీని గురించి తెలుసు. అర్థరైటిస్ అంటే.. కీళ నొప్పి. సాధారణంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్ల దగ్గర నొప్పి, వాపు, అవి గట్టిగా (స్థిరంగా) మారడాన్ని, ఆయా కీళ్లలో కదలికలు తగ్గడాన్ని 'అర్థరైటిస్'గా చెప్పవచ్చు. ఈ సమస్యల తీవ్రత సాధారణంగా ఉదయం పూట ఎక్కువగా ఉంటుంది. దీన్ని మొదట్లో గుర్తిస్తే.. అదుపులో ఉంచుకోవడం సాధ్యం. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా శరీర వైకల్యాలు రావచ్చు. మన దేశంలో 180 మిలియన్లకు పైగా అర్థరైటిస్ కేసులు ఉన్నాయి. డయాబెటిస్, ఎయిడ్స్, క్యాన్సర్ సహా ఇతర వ్యాధుల కంటే అర్థరైటిస్ సమస్య తీవ్రంగా ఉందనే చెప్పుకోవాలి. అర్థరైటిస్ సమస్య ఇంత ఎక్కువగా ఉన్నా.. ప్రజలలో దీనిపై ఎన్నో అపోహలు ఉన్నాయి.

అర్థరైటిస్ ఎన్ని రకాలు..

అర్థరైటిస్ ఎముకలు, వాటి కణజాలాలకు సంబంధించిన సమస్య. అర్థరైటిస్‌లో 100కు పైగా రకాలు ఉన్నాయి. అయితే ఇందులో ఆస్టియో అర్థరైటిస్, రుమటాయిడ్ అర్థరైటిస్, యాంకైలోజింగ్ స్పాండైల్ అర్థరైటిస్, గౌట్, జువెనైల్ ఇడియోపతిక్ అర్థరైటిస్ (పిల్లల్లో వచ్చే అర్థరైటిస్), లూపస్, సొరియాటిక్ అర్థరైటిస్ వంటివి కొన్ని.

అర్థరైటిస్ ఎందుకు వస్తుంది.. అర్థరైటిస్‌లో ప్రధానంగా ఆస్టియో అర్థ్రయిటిస్, రుమటాయిడ్ అర్థ్రయిటిస్ అని రెండు రకాలు ఉంటాయి. వృద్ధాప్యంలో మోకాలు, తుంటి కీళ్లు అరగడం వల్ల ఆస్టియో అర్థ్రయిటిస్ వస్తుంది. రుమటాయిడ్ అర్థ్రయిటిస్‌లో రోగనిరోధకశక్తి ఎదురు తిరగడంవల్ల కీళ్ల దగ్గరున్న కణాలన్నీ ఇన్‌ఫ్లమేషన్‌కి గురై వాచిపోతాయి. చేతులూ వేళ్లూ మణికట్టూ కాళ్లూ... ఇలా కీళ్ల భాగాలతోపాటు శరీరంలోని ఇతర కణజాలాలూ కండరాలమీదా దీని ప్రభావం ఉంటుంది. దాంతో ఏత్తాశయం, ఊపిరితిత్తుల సమస్యలతోపాటు రక్తహీనత, లో బీ1, మలబద్ధకం వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇన్ఫెక్షన్ల కారణంగా సొరియాటిక్, సెప్టిక్, థంబ్... వంటి ఇతరత్రా ఆర్థ్రయిటిస్ వ్యాధులూ వస్తుంటాయి. వంశపారంపర్యంగా గానీ, ఆటలు ఆడేటప్పుడు తగిలిన గాయాలవల్లో, ఊబకాయం కారణంగా కీళ్లమీద బరువు ఎక్కువ పడటం, పోషకాహార లోపం, శారీరక శ్రమ, కాల్షియంలోపం, నిద్రలేమి, జీవక్రియాలోపాలు, ఒత్తిడి, డిప్రెషన్.. .ఇలా అనేక కారణాల వల్ల ఆర్థ్రయిటిస్ సమస్యలు వస్తుంటాయి.

లక్షణాలు.. అర్థరైటిస్ లక్షణాలు అందరిలోనూ ఒకేలా ఉండవు. మొదటిదశలో ఆకలి తగ్గడం, జ్వరం, బాగా నీరసించిపోవడం, బరువు తగ్గడం వంటివి కనిపిస్తాయి. చేతులు, కాళ్లలోని కీళ్లలో నొప్పులు, వాపులు ఉంటాయి. కీళ్లు ఎర్రగా కమిలినట్లుగా ఉండి, విపరీతమైన నొప్పినిస్తాయి. ప్రత్యేకించి ఉదయం పూట నొప్పి ఉంటుంది.

వృద్ధులకే వస్తుందా..? అర్థరైటిస్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఇది వృద్ధులలో ఎక్కువగా కనిపిస్తుంది. కానీ ఇది పిల్లలలో, యువకులనూ ప్రభావితం చేస్తుంది. పిల్లలలో జువైనల్ ఇడియోపతిక్ అర్థ్రయిటిస్ వస్తుంది. ఇది 16 ఏళ్ల కన్నా చిన్నవారిలోనే వస్తుంటుంది. ఎక్కువగా 2-4 ఏళ్ల వయసులో కనిపిస్తుంటుంది. ఇది కీళ్లను శాశ్వతంగా దెబ్బతీస్తుంది.

కీళ్ల నొప్పులన్నీ.. అర్థరైటిస్ కారణంగానేనా..? స్నాయువు, కాపు తిత్తుల వాపు,ఇతర మృదు కణజాలాలలో సహా అనేక వ్యాధులు కీళ్ల నొప్పులకు కారణమవుతాయి అర్థరైటిస్ మాదిరిగానే నొప్పి వస్తాయి. మీకు ఏ రకమైన నొప్పివస్తుందో.. సరిగ్గా నిర్ధారించుకోండి.

కీళ్లనొప్పులు వాటికవే తగ్గుతాయా..? అర్థరైటిస్‌ను మొదట్లోనే గుర్తించి, చికిత్స తీసుకుంటే మంచిదని డాక్టర్ బీరెన్ నాదకర్ణి అంటున్నారు. రుమటాయిడ్ అర్థ్రయిటిస్‌ను నిర్లక్ష్యం చేస్తే కారణంగా గుండె, రక్తనాళాలు, మెదడు, చర్మం, కళ్లు, ఊపిరితిత్తులను దెబ్బతీస్తుంది. సరైన సమయంలో చికిత్స తీసుకుంటే.. దీర్ఘకాలిక ప్రభావాలను నివారించవచ్చు.

అర్థరైటిస్ ఉంటే వ్యాయామం చేయవచ్చా..? అర్థరైటిస్ ఉన్నవారు వ్యాయామం చేయవచ్చని డాక్టర్ బీరెన్ నాదకర్ణి అన్నారు. వ్యాయామం వాపు, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. కదలికలను, కీళ్ల బలాన్ని, ఫ్లెక్సిబిలిటీని పెంచుతుంది. మీకు శారీరక శ్రమ లేకపోతే.. లక్షణాలు అధ్వాన్నంగా మారే అవకాశం ఉంది. ఏ వ్యాయామం చేసినా.. మీ లిమిట్ తెలుసుకోవడం మంచిది. ట్రైనర్ పర్యవేక్షణలో వ్యాయామం చేయండి.

హీట్ ప్యాడ్‌తో నొప్పి తగ్గుతుందా..? కూల్, హీట్ ప్యాడ్‌లు రెండూ కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం ఇస్తాయి. కూల్ ప్యాట్ కీళ్ల వాపు, నొప్పిని తగ్గిస్తుంది. మీకు కీళ్లు నొప్పిగా ఉన్నప్పుడు, వ్యాయామం చేసే ముందు హీట్ ప్యాట్ పెట్టుకుంటే రిలీఫ్‌గా ఉంటుంది.

ఈ జాగ్రత్తలు తీసుకోండి.. మన లైఫ్‌స్టైల్‌లో కొన్ని మార్పులు చేసుకున్నా.. అర్థరైటిస్ లక్షణాల నుంచి ఉపశమనం పొందవచ్చని డాక్టర్ బీరెన్ నాదకర్ణి అన్నారు. రోజూ వ్యాయామం చేస్తూ, పోషకాహారం తీసుకుంటే మంచిదని అన్నారు.

ఈ 5 స్టెప్పులతో ముఖం మెరుస్తుంది

కనీసం నెలకు ఒకసారైనా ఫేషియల్ మీ ముఖానికి మెరుపును అందించడానికి గొప్ప మార్గం. తమ ముఖ సౌందర్యాన్ని కాపాడుకోవడంలో శ్రద్ధ వహించే వారికి ఫ్రూట్ ఫేషియల్ అంటే చాలా ఇష్టం. బెర్రీస్‌లో యాంటీఆక్సిడెంట్లు మరియు అద్భుతమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ చర్మానికి అద్భుతాలు చేస్తుంది. మీ ముఖాన్ని కాంతివంతం చేయడానికి వివిధ రకాల పండ్లను ఉపయోగించవచ్చు.

చాలా మంది బ్యూటీ పార్లర్‌కు బ్యూటీ ట్రీట్‌మెంట్ కోసం వెళ్తుంటారు. అయితే ఇంట్లోనే మీ ముఖం కోసం కొన్ని పనులు సులభంగా చేసుకోవచ్చు. మీరు ఇవ్వడు ఒక్క పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఫ్రూట్ ఫేషియల్‌ను సిద్ధం చేసుకోవచ్చు. దాని కోసం ఇక్కడ కొన్ని సాధారణ దశలు ఉన్నాయి. సెలబ్రిటీ ట్రెండ్‌ను అనుసరించి, మీరు ఇంట్లోనే కొన్ని ఫ్రూట్ ఫేషియల్‌లను ప్రయత్నించవచ్చు. మీ చర్మాన్ని ఆరోగ్యంగా మరియు మెరిసేలా చేయడానికి ఇంట్లోనే ఫ్రూట్ ఫేషియల్ చేయడానికి దశల వారీ మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

ముఖానికి ఫ్రూట్ ప్యాక్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే పండ్లు మీ చర్మానికి ఆక్సీకరణ నష్టం జరగకుండా కాపాడతాయి. అలాగే విటమిన్ ఎ పుష్కలంగా ఉండే పండ్లను తినడం వల్ల మొటిమలను తగ్గించుకోవచ్చు. బొప్పాయి, పుచ్చకాయ మరియు నిమ్మకాయ వంటి పండ్లలో ఉండే ఎంజైమ్‌లు శక్తి ఉత్పత్తులుగా పనిచేస్తాయి మరియు ముఖాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడతాయి. పండ్లలో తేమ పుష్కలంగా ఉంటుంది కాబట్టి అవి మీ చర్మానికి పోషణనిస్తాయి. పండ్లు మీ చర్మం యొక్క స్థితిస్థాపకతను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ఇది హైడ్రేట్‌గా ఉంచుతుంది మరియు అకాల ముడతలు మరియు చర్మం వృద్ధాప్యాన్ని తగ్గిస్తుంది.

ఫ్రూట్ ప్యాక్ ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు పండ్లు మీ చర్మంలోని మురికిని తొలగించడం ద్వారా చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచడంలో సహాయపడతాయి. ఫ్రూట్ ఫేషియల్స్ వాటి హైడ్రేటింగ్ లక్షణాలతో మీ చర్మానికి కొత్త జీవితాన్ని తిరిగి అందించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ మరియు అవకాడో చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి కొన్ని ఉత్తమమైన పండ్లు. నారింజ వంటి పండ్లు మొటిమలతో పోరాడటానికి గ్రేట్ గా సహాయ పడుతాయి మరియు వాటిలో ఉండే విటమిన్ సి చర్మానికి పోషణనిస్తుంది. స్ట్రాబెర్రీలు మరియు కివీస్ వంటి పండ్లలో ఉండే యాంటీ-టానింగ్ ఏజెంట్లు సహజంగా అసమాన టాన్ లైన్లను వదిలించుకోవడానికి సహాయపడతాయి. నేచురల్ ఫ్రూట్ ఫేషియల్స్ మీ చర్మాన్ని ప్రకాశవంతంగా మరియు శక్తివంతం చేయడానికి సహాయపడతాయి.

స్టెప్ 1 - పాలతో చర్మాన్ని శుభ్రపరచండి చర్మంపై పేరుకుపోయిన మురికిని తొలగించడానికి లోతైన శుభ్రతతో మీ చర్మాన్ని సిద్ధం చేయడం ద్వారా ప్రారంభించండి. మీరు మీ చర్మాన్ని శుభ్రపరచడానికి చల్లని, పచ్చి పాలను ఉపయోగించవచ్చు. ఇది రంధ్రాలను శుభ్రం చేయడానికి బాగా పనిచేస్తుంది. మీ ముఖాన్ని నీటితో కడిగిన తర్వాత, ఒక గిన్నె చల్లటి పాలను తీసుకుని, కాటన్ క్లాత్‌తో పాలను మీ ముఖం మరియు మెడపై అప్లై చేయండి. దీన్ని 10 నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.

స్టెప్ 2 - నిమ్మ తొక్కలతో ఎక్స్‌ఫోలియేట్ చేయండి చర్మంలోని మురికిని తొలగించిన తర్వాత మీరు చనిపోయిన చర్మ కణాలను కూడా తొలగించాలి. మీ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి మీకు స్క్రబ్ అవసరం. ఎండిన నిమ్మ తొక్కలను ఉపయోగించి మీరు సహజ స్క్రబ్‌ను తయారు చేసుకోవచ్చు. నిమ్మ తొక్కలను గ్రైండ్ చేసి, నీళ్ళు పోసి పేస్ట్ లా చేయాలి. ఈ పేస్ట్‌ను వృత్తాకార కదలికలో మీ కళ్ళ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని నివారించండి. సుమారు 5 నిమిషాల పాటు ఈ ప్రక్రియను కొనసాగించండి మరియు ఇది చనిపోయిన చర్మ కణాలను శాంతముగా తొలగించడానికి సహాయపడుతుంది. మీ ముఖాన్ని మళ్లీ నీటితో బాగా కడగాలి.

స్టెప్ 3 - అవిరి మరియు ఓపెన్ రంధ్రాలను చర్మ రంధ్రాలను తెరవడం ఖచ్చితంగా ఒక ముఖ్యమైన దశ. ఎందుకంటే కాలక్రమేణా అక్కడ మురికి తగిలి పెద్దదవుతుంది. ఫేషియల్ స్టీమర్‌ని ఉపయోగించడం వల్ల మీ చర్మ రంధ్రాలను తెరవవచ్చు. మీకు మీ స్వంత ఫేషియల్ స్టీమర్ లేకపోతే, మీరు ఒక గిన్నె నీటిని మరిగించి, దాని నుండి ఆవిరి పట్టవచ్చు. సుమారు 10 నిముషాల పాటు ఆవిరి పట్టి, ఆపై మందపాటి గుడ్డతో మీ ముఖాన్ని తుడవండి. ఇది బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

స్టెప్ 4 - ఫ్రూట్ ప్యాక్ చేయండి పండ్ల ప్యాక్ తయారు చేయడం చాలా సులభం. అయితే, మీరు మీ చర్మాన్ని బట్టి ప్యాకిని సిద్ధం చేసుకోవాలి. మీ చర్మం ఆధారంగా మీరు తయారు చేసుకోగల ప్యాకిలు ఇక్కడ ఉన్నాయి. డ్రై స్కిన్ - మీకు పొడి చర్మం ఉంటే అరటిపండు మరియు తేనె కలిపి ప్యాక్ చేయండి. యాంటీ ఏజింగ్ - మీ చర్మం బిగుతుగా మరియు ముడతలు పడినట్లయితే, బొప్పాయి గుజ్జు మరియు తేనెతో ప్యాక్ చేయండి. జిడ్డుగల చర్మం - మీరు జిడ్డుగల మరియు మొటిమలకు గురయ్యే చర్మం కలిగి ఉంటే, బెర్రీలు మరియు నిమ్మరసంతో ప్యాక్ చేయండి. సాధారణ చర్మం ఉన్నవారు ఈ ప్యాకిలలో దేనినైనా ఉపయోగించవచ్చు.

స్టెప్ 5 - ఫ్రూట్ ప్యాకిని అప్లై చేయండి మీ చర్మ రకాన్ని బట్టి ప్యాక్‌ను తయారు చేసిన తర్వాత, మీ ముఖం మరియు మెడపై సున్నితంగా అప్లై చేయండి. మీ వేళ్లతో ముఖాన్ని మసాజ్ చేయండి. లైట్ ప్రెజర్ అప్లై చేసి పైకి మసాజ్ చేయండి. మీ ముఖాన్ని 5 నిమిషాలు మసాజ్ చేసిన తర్వాత, ఈ ప్యాక్‌ను మరో 10 నిమిషాలు ఉంచండి. మరింత రిఫ్రెష్ ప్రభావం కోసం మీరు మీ కళ్ళను గులకరాళ్ళతో కప్పుకోవచ్చు. చివరగా మీ ముఖాన్ని నీటితో శుభ్రంగా కడుక్కోండి మరియు మీ చర్మంపై తక్షణ మెరుపు కనిపిస్తుంది. ఉత్తమ ఫలితాల కోసం నెలకు ఒకసారి లేదా 15 రోజులకు ఒకసారి ఫ్రూట్ ఫేషియల్ చేయండి.

ఈ ఆకు వేసి అన్నం వండితే జర్దాలా ఉంటుందట

సాధారణంగా పులావ్, బిర్యానీ చేసేటప్పుడు కొన్ని ఎక్స్‌ట్రా మసాలాలు యాడ్ చేస్తాం. కొన్ని బిర్యానీ మసాలాలని అన్నంలో వేస్తాం. ఇవి మామూలు అన్నానికి మరింత రుచిని తీసుకొస్తాయి. అవన్నీ ప్రతిసారి వేయలేం కానీ, బిర్యానీ ఆకు అయితే వేయొచ్చుగా. అవును బిర్యానీ ఆకు అన్నం ఉడికేటప్పుడు వేసి చూడండి. మామూలు అన్నం కంటే రుచి అమాంతం పెరుగుతుంది. దీనిని వేయడం వల్ల రుచి మాత్రమే కాదు. ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ఇందులో బిర్యానీ ఆకులోని గొప్ప గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

సాధారణంగా బిర్యానీ ఆకులో విటమిన్ ఎ, బి6, విటమిన్ సి వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచి జీవక్రియను మెరుగు చేస్తాయి. ఇందులోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లు, అలెర్జీలను తగ్గిస్తాయి. డిజిటల్ జర్నల్ వెబ్ ఎమ్‌డిలో ప్రచురించిన ఓ అధ్యయనం ప్రకారం, బిర్యానీ ఆకుల్లో స్టైఫిలోకాకస్ ఆరియస్, ఇ కోలి వంటి బ్యాక్టీరియాను దూరం చేసే గుణాలు ఉంటాయి. దీంతో ఎన్నో సమస్యలు దూరమవుతాయి. అంతేకాకుండా, బిర్యానీ ఆకుల్లో అల్పర్, క్యాన్సర్‌కి కారణమయ్యే బ్యాక్టీరియా హెచ్‌పైలోరితో కూడా పోరాడే గుణాలు ఉన్నాయని తెలిపింది. అంతే కాదండోయ్ వీటిలో గుణాలు ఒత్తిడి, ఆందోళనను కూడా దూరం చేస్తాయి.

ఎలా వేయాలి.. మనం అన్నం ఉడికించేటప్పుడు కుక్కర్ అయినా, గిన్నెలో అయినా బిర్యానీ ఆకులను వేయాలి. అన్నం ఉడికాక ఈ ఆకుని తీసేయొచ్చు. బిర్యానీ చేసేటప్పుడు మామూలుగా ఎలాగూ మసాలా వేసే టైమ్‌లోనే ఇది వేస్తాం కదా. ఈ ఆకు వేయడం వల్ల రుచి వస్తుంది. నార్మల్‌గా అన్నం వండేటప్పుడు క్వాంటిటీని బట్టి ఒకటి, రెండు వేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల ఫ్లేయిన్ రైస్ కూడా బిర్యానీ ఫ్లేవర్‌తో రుచి, వాసనతో నోరూరిస్తుంది.

పిల్లల్లో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?

వైట్ హౌడ్ లుకేమియా: లుకేమియా (బ్లడ్ క్యాన్సర్) అనేది ప్రపంచవ్యాప్తంగా యుక్తవయస్కులు, పిల్లలలో సర్వసాధారణమైన క్యాన్సర్. ప్రారంభ రోగ నిర్ధారణ, సకాలంలో చికిత్స చాలా ముఖ్యం అయినప్పటికీ, పెద్దల కంటే పిల్లలు ప్రారంభ చికిత్సకు సానుకూలంగా స్పందిస్తారని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అసలు ఈ బ్లడ్ క్యాన్సర్ అంటే ఏమిటి..? బ్లడ్ క్యాన్సర్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది? అన్న అంశాలపై ఇంటర్నేషనల్ క్యాన్సర్ ఆర్గనైజేషన్ నిర్వచించిన అధ్యయనం ప్రకారం.. లుకేమియా అనేది తెల్ల రక్త కణాలను ప్రభావితం చేసే క్యాన్సర్. మన శరీర రోగనిరోధక వ్యవస్థలో తెల్ల రక్తకణాలు ముఖ్యమైన భాగం. క్యాన్సర్ ఈ కణాలను ప్రభావితం చేసినప్పుడు, ఎముక మధ్యలో అసాధారణ తెల్ల కణాలు ఏర్పడతాయి. ఇది రక్తప్రవాహం ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు వెళ్లి ఆరోగ్యకరమైన కణాలను నాశనం చేస్తుంది. ఈ ఆరోగ్యకరమైన కణాలు క్షీణించినప్పుడు, ఇన్ఫెక్షన్, వ్యాధులు పెరుగుతాయి. శరీరం బలహీనపడుతుంది. పిల్లలు, యుక్తవయస్కులు అటువంటి అంటువ్యాధులతో పోరాడటానికి పెద్దల కంటే బలంగా స్పందిస్తారు. పిల్లలు, యువకుల శరీరాలు క్యాన్సర్ చికిత్సలకు మెరుగ్గా స్పందిస్తాయని గుర్తించారు.

పిల్లలలో బ్లడ్ క్యాన్సర్: ప్రమాద కారకాలు లుకేమియా కుటుంబ చరిత్రను కలిగి ఉండటం వలన పిల్లలలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దీనిని లి-ఫ్రామెని సిండ్రోమ్ అంటారు. దీని అర్థం వంశపారంపర్య క్యాన్సర్ ప్రమాదం. ప్రభావితమైన జన్యువుల ఆధారంగా పిల్లలకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. పిల్లవాడు ఇంతకు ముందు ఏదైనా రేడియేషన్ థెరపీకి గురైనట్లయితే, లేదా బెంజీన్ వంటి రసాయనాల అధిక వినియోగానికి గురైనట్లయితే, లుకేమియా అభివృద్ధి చెందే ప్రమాదం పెరుగుతుంది.

పిల్లలలో బ్లడ్ క్యాన్సర్ లక్షణాలు ఏమిటి? చాలా మంది పిల్లలకు లుకేమియా అసాధారణ లక్షణాలు లేవు. ఇది రోగనిరోధక సంబంధిత వ్యాధి. రాజీపడిన రోగనిరోధక వ్యవస్థ కలిగిన ఎవరైనా అనుభవించే ప్రతిదీ లుకేమియా బాధితులలో కూడా కనిపిస్తుంది.

విపరీతమైన అలసట: పిల్లవాడు అన్ని సమయాలలో అలసిపోయినట్లు, ఇతర పిల్లలతో ఆడుతున్నప్పుడు అకస్మాత్తుగా అలసిపోయినట్లు అనిపిస్తే, ఇది రోగనిరోధక వ్యవస్థ సమస్యకు సంకేతం కావచ్చు. పిల్లవాడు ఏదైనా కఠినమైన పనులు చేయలేకపోవటం, ఎప్పుడు చూసిన బలహీనంగా ఉన్నట్లుంటే వెంటనే దాన్ని తగిన వైద్య పరీక్షలు చేయించాలి.

రక్తస్రావం లేదా గాయాలు: పిల్లలకి తరచుగా గాయాలు ఉంటే, అవి త్వరగా నయమయ్యేలా లేదా నయం కావడానికి చాలా సమయం తీసుకుంటే టెస్టులు చేయించాలి. పిల్లలకి రక్తస్రావం ఉంటే, వెంటనే వైద్య సహాయం తీసుకోండి.

ఇన్ఫెక్షన్ , జ్వరం: ఇన్ఫెక్షన్, జ్వరం అనేవి పిల్లలు పెద్దలలో అన్ని రకాల క్యాన్సర్ల సాధారణ లక్షణం. పిల్లలకి నిరంతర జ్వరం ఉంటే, జ్వరం చాలా కాలం పాటు తగ్గకపోతే, వెంటనే ఆయా టెస్టులు చేయించాల్సి ఉంటుంది. మీకు తరచుగా ఇన్ఫెక్షన్లు మరియు జ్వరాలు ఉంటే, సాధారణ మందులతో సరిగ్గా తగ్గకపోయినా, తరచుగా వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది. వెంటనే పరీక్షలు చేయించుకోవాలి.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు: మీరు తరచుగా లేదా నిరంతర దగ్గు లేదా శ్వాస తీసుకోవడంలో ఎటువంటి అంతర్లీన శ్వాసకోశ సమస్యలు లేకుండా ఉంటే జాగ్రత్తగా ఉండండి. లుకేమియాతో పోరాడుతున్న పిల్లలకి విలక్షణంగా లేని ఇతర లక్షణాలు ఉన్నాయి. వీటిలో చిగుళ్ల సమస్యలు, శరీరంపై దద్దుర్లు, వేగంగా బరువు తగ్గడం, శరీరంలోని ఏదైనా భాగంలో వాపు, కీళ్ల నొప్పులు, తిమ్మిర్లు, తలనొప్పి, నిరంతర వాంతులు ఉన్నాయి. మంచి జీవనశైలిని గడపడం, మీ పిల్లల కోసం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్లాన్ చేయడం ఏ తల్లిదండ్రులకైనా మొదటి ప్రాధాన్యతగా ఉండాలి. ముఖ్యంగా కోవిడ్ అనంతర కాలంలో ఇవి మరీ తప్పనిసరి.

మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ఇలా చేయండి

ఉరుకులు పరుగుల జీవితంలో జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా గుండె రోగాలు వస్తుంటాయి. గుండె శరీరంలో అతి ముఖ్యమైన అంగం. అందుకే గుండెను పరిరక్షించుకోవల్సిన బాధ్యత ఉంది. తెలిసో తెలియకో చేసే తప్పులు ఆ గుండెను అనారోగ్యానికి గురి చేస్తాయి.

రోజువారీ జీవితంలో చాలా సార్లు అనారోగ్యకరమైన పదార్థాలు తీసుకుంటుంటాం. ఇవి గుండె ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపిస్తుంటాయి. అందుకే ఇటు గుండెతో పాటు అటు శరీరంపై కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా అధిక కేలరీలు, సోడియం ఉండే ఆహార పదార్థాల్ని దూరం పెట్టాలి. ఎందుకంటే ఇవి స్థూలకాయం, డయాబెటిస్, హృద్రోగం వంటి సమస్యలకు దారితీస్తాయి. ఈ వ్యాధుల్నించి దూరంగా ఉండాలంటే ఈ ఆహార పదార్థాలను దూరంగా ఉంచాలి.

కూరగాయలు, పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో మనిషి శరీరానికి కావల్సిన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కూరగాయలు, పండ్లలో కేలరీలు తక్కువగా ఉండి..ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కూరగాయలు, పండ్లు, ప్లాంట్ ఫుడ్స్ గుండె రోగాల్ని నియంత్రించడంలో దోహదపడతాయి. అందుకే మీ డైట్‌లో ఆకు పచ్చని కూరగాయల్ని చేర్చాలి.

ఇక తృణ ధాన్యాల్లో ఫైబర్ మోతాదు అధికంగా ఉంటుంది. ఇందులో పోషక పదార్థాలు కూడా ఎక్కువే. బ్లడ్ ప్రెషర్, గుండె సంబంధిత వ్యాధుల్ని తగ్గిస్తాయి. ప్రాసెస్డ్ ఫుడ్‌ను దూరంగా పెట్టి..ఆ స్థానంలో తృణ ధాన్యాల్ని చేర్చాలి.

మీరు తినే ఆహారంలో ఉప్పు విషయంలో జాగ్రత్త అవసరం. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటుకు గురవుతారు. ఇది గుండెపోటు ముప్పును పెంచుతుంది. ఉప్పు వాడకాన్ని తగ్గించడం ద్వారా వ్యాధుల్ని దూరం చేయవచ్చు.

విద్యార్థులకు విజ్ఞానం

- భోపాల్ గ్యాస్ విషాదం ఏ గ్యాస్ లీకేజి వల్ల సంభవించింది? - మిథైల్ ఐసోసైనైట్ (MIC)
- ఇతై ఇతై వ్యాధి దేని వల్ల వస్తుంది? - కాడ్మియం కారణంగా
- అమ్ల వర్షపు నీట pH విలువ ఎంత? - 4.2 కంటే తక్కువ
- మామిడికాయను పండించడానికి ఉపయోగించే రసాయనం ఏది? - కాల్షియం కార్బైడ్
- భారతీయ పర్యావరణ శాస్త్ర పితామహుడిగా ఎవరిని పిలుస్తారు? - రామ్‌దేవ్ మిశ్రా
- సైలెంట్ వ్యాలీ నేషనల్ పార్క్ ఎక్కడ ఉంది? -కేరళ
- ఏ వాతావరణ పొరలో ఎక్కువ మేఘాలు ఉన్నాయి? - ట్రోపోస్ఫియర్
- భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కాంచన్‌జంగా పర్వత శిఖరం ఉంది ? - సిక్కిం
- భారత్ సేవక్ సమాజ్ స్థాపకుడు ఎవరు ? - గోపాల్ కృష్ణ గోఖలే
- బౌద్ధమతం యొక్క మూడు రత్నాలు ఏమిటి ? - బుద్ధుడు, ధర్మము, సంఘము
- జనాభా గణన ఎన్ని సంవత్సరాలలో జరుగుతుంది ? - 10 సంవత్సరాలు
- కత్తితో ఏ లోహాన్ని సులభంగా కత్తిరించవచ్చు ? - సోడియం
- ఉత్తమ విద్యుత్ వాహకం ? - వెండి
- సోడా నీటిలో నిమ్మరసం కలిపినప్పుడు, బుడగలు రావడం ప్రారంభమవుతాయి ఎందుకు ? - కారమ వలన
- కత్తిరించిన ఆపిల్ యొక్క రంగు కొంత సమయం తర్వాత గోధుమ రంగులోకి మారుతుంది, ఎందుకంటే ఇది ఏర్పడటానికి గాలిలో దేనితో చర్య జరుపుతుంది ? - ఐరన్ ఆక్సైడ్
- నున్నంలో నీరు కలిపినప్పుడు ఏ వాయువు విడుదలవుతుంది ? - బొగ్గుపులుసు వాయువు
- ఉసిరిలో ఏ విటమిన్ పుష్కలంగా లభిస్తుంది ? - విటమిన్ సి
- కాగితం ఏ దేశంలో కనుగొనబడింది ? - చైనా
- భారతదేశంలోని సాయుధ దళాల సుప్రీం కమాండర్ ఎవరు ? - రాష్ట్రపతి
- ఏ గొప్ప వ్యక్తిని 'ఐరన్ మ్యాన్' అని పిలుస్తారు ? - సర్దార్ పటేల్

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 12వ వార్డులో గల 7వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి అర్హత గల వారికి దృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజలకు సత్వర సేవలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ రూపొందించారన్నారు. గతంలో ఏ దృవపత్రం కావాలన్నా కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు జగనన్న సురక్షతో కేవలం ఒక్క రోజులోనే 11 రకాల సేవలకు సంబంధించిన సర్టిఫికేట్లు ప్రజలకు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నాజిరావు, సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్లు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యంతో ఉన్న మహిళా సర్పంచును పరామర్శించిన ఎమ్మెల్యే

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): తీవ్ర అనారోగ్యం పాలై విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళ సర్పంచ్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడానికి స్వయంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం విశాఖపట్నం కెజిహెచ్ వెళ్లారు. మాకవరపాలెం మండలం తాడపాల సర్పంచ్ లక్ష్మీజు మౌనిక అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యంతో విశాఖ కెజిహెచ్‌లో చికిత్స కోసం చేరారు. స్వయంగా ఎమ్మెల్యే అక్కడికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే జగనన్న సచివాలయాలు కన్వీనర్ తమరాన శ్రీనివాస్ తండ్రి విశాఖలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో అపరేషన్ చేయించుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు తండ్రి కావడంతో ఎమ్మెల్యే స్వయంగా విశాఖ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

నర్సీపట్నం నియోజకవర్గ ప్రజాసమస్యలపై జనసేన ఆందోళన

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం రోడ్డుపై బైటాయించి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో హెచ్.వి.జయరాంను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనం కోసం జనసేన కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పర్యటించినప్పుడు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. మంచినీటి సమస్య, రోడ్ల సమస్య అధికంగా ఉందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఎన్ని సమస్యలు ఉన్నా ఎమ్మెల్యే కనీసం పట్టించుకోవడం లేదన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో అర్బాటంగా రూ.166 కోట్లతో మొదలుపెట్టిన మంచినీటి పథకం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని దీనిపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో వారు పారిపోయారన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో అపారిశుద్ధ్యం రాజ్యమేలుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వైసిపి నాయకులు గుండాల్లా ప్రవర్తిస్తున్నారని సమస్యలపై దృష్టిసారించడం లేదన్నారు. గత ప్రభుత్వ హయంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను నాలుగేళ్లు గడుస్తున్నా అందించలేదన్నారు. మున్సిపల్ కమిషనర్ అవినీతిగా కేరాఫ్‌గా మారిపోయారన్నారు. నాతవరం మండలం వల్సంపేట పంచాయతీ తాళ్లపాలెం అంగన్వాడీ కేంద్రం లేదన్నారు. దీంతో ఉటమళ్లకు మూడు కిలో మీటర్ల దూరం నడిచివెళ్లే పరిస్థితి ఉందన్నారు. మాకవరపాలెం మండలం భూనిర్వాసిత గ్రామం జి.వెంకటాపురంలో మంచినీటి కొరత ఉందన్నారు. ఇళ్కడ సుజల స్రవంతి పథకం ఉన్నా ఎందుకు పనికి రాకుండా పోయిందన్నారు. ఎన్ని గ్రామాల్లో జగనన్న కాలనీ పేరుతో పేద ప్రజలకు ఇచ్చిన స్థలాలు నివాసాలకు అనుకూలంగా లేక కట్టుకోవడం లేదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ అడ్డేపల్లి సౌజన్య మాట్లాడుతూ మున్సిపాలిటీ పారిశుద్ధ్యం అధికంగా ఉందన్నారు. అసలే వర్షాకాలం ప్రారంభం కావడంతో డెంగ్యూ జ్వరాలు విజృంభించే అవకాశం ఉందన్నారు. కనీసం దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. రెండు నెలల నుంచి లైట్లు లేవన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో వైసిపి నాయకులకు ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు అడ్డేపల్లి గణేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, డాక్టర్ నారాయణరావు, చిరంజివి శ్రీను, లంక పాత్రుడు అధిక సంఖ్యలో జనసైనికులు, ఆయా గ్రామస్థులు పాల్గొన్నారు.

సంక్షేమంతో బాగుపడ్డ పేదల బతుకులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోపేదల జీవితాలు బాగుపడ్డాయని. ఒకప్పుడు గ్రామాలలోకి వెళ్లే ప్రజాప్రతినిధుల వద్ద గ్రామస్తులు సమస్యలను యాకరువు పెట్టుకునే వారని, అయితే ఇప్పుడు ఆ పరిస్థితి తగ్గుముఖం పట్టిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి మండలం గొలగాం పంచాయతీ కే టీపీ పాలెం,ఎల్లారమ్మ కాలనీలలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు గ్రామస్తులు అమర్నాథ్కు ఘనస్వాగతం పలికారు. వేలాది మంది మహిళలు వెంట రాగా అమర్నాథ్ గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను అందజేశారు. స్థానికులు డ్రైన్లు, ఇంటింటి కొళాయిలు కావాలని మంత్రి అమర్నాథ్ను కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ కే టీపీ పాలెం లో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి 11 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఇది ఇలా ఉండగా బి.దుర్గా అనే మహిళ మంత్రి వద్దకు వచ్చి తన ఇద్దరు పిల్లలు యూరిన్ కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన మెడికల్ రిపోర్టులను అమె మంత్రి అమర్నాథకు చూపించగా, వాటిని పరిశీలించి సంబంధిత వైద్యులతో మాట్లాడి పిల్లలకు మెరుగైన వైద్యం చేయిస్తామని హామీ ఇచ్చారు. గొలగాం గ్రామంలోని ఎస్సీ కాలనీలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ కాలువలను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా ఎల్లారమ్మ కాలనీలో పది లక్షల రూపాయలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. అలాగే కొత్త తలారివారి పాలెంలో 17.77 లక్షల రూపాయలతో నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంత్రి ప్రారంభించారు. ఈ పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వలన గ్రామ ప్రజల జీవనశైలి మెరుగుపడిందని అన్నారు. ఇప్పటికీ ప్రభుత్వ పథకాలు, అవసరమైన ధ్రువపత్రాలు అందని వారికి అందించేందుకు వీలుగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని

చేపడుతున్నామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వాలలో ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను వినడానికి కూడా ఇష్టపడేవారు కాదని, కానీ జగన్ మోహన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకోవాలని ప్రజా ప్రతినిధులను పంపుతున్నారంటే, గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా తెలుసుకోవాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

కార్మికుల భద్రతకు పటిష్ట రక్షణ చర్యలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా లోని అన్ని రకాల పరిశ్రమలలో కార్మికుల భద్రతకు సంబంధించిన ముందస్తు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కర్మాగారాలలో కార్మికుల భద్రత కు సంబంధించి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 301 పరిశ్రమలలో పారిశ్రామికేతర రంగాలకు చెందిన 95 సంస్థలు మినహా మిగిలిన 206 కర్మాగారాలలో భద్రతకు సంబంధించి అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన చర్యలను పూర్తి చేయించాలన్నారు. ఇప్పటికే 186 పరిశ్రమలలో చేపట్టవలసిన అంశాలను తెలియజేశామని అధికారులు తెలిపారు. భద్రత రక్షణ చర్యలపై ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్లు, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ అధికారులు వారం రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పీటిస్సింటిపై తీసుకున్న చర్యలు పై యాక్షన్ టేకన్ రిపోర్టును వారం రోజుల్లో పంపించాలని జిల్లా కార్మికాధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ లను ఆదేశించారు. బాయిలర్ నిర్వహణపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని బాయిలర్సు శాఖను ఆదేశించారు. డివిజన్ స్థాయిలో కూడా సమీక్ష నిర్వహించాలన్నారు.

ప్రతి కర్మాగారంలో మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. కార్మికుల భద్రత మరియు సంక్షేమంపై యాజమాన్యం దృష్టిపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ల సలహాలను తీసుకోవాలన్నారు.

అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్ మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించేటప్పుడు ఏవిధంగా స్పందించాలనే విషయమై కార్మికులకు శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. కర్మాగారాలకు చెందిన నోడల్ అధికారి, ముఖ్య అధికారుల ఫోన్ నెంబర్లు రెవెన్యూ పోలీస్ ఫైర్ శాఖల వద్ద ఉండాలన్నారు. ముఖ్యంగా రియాక్టర్ల వద్ద పనిచేసేవారు సంబంధిత అంశంలో విద్యార్హత కలిగిన వారై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక అధికారి బుద్ధా మునుస్వామి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ త్రినాథ్, ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్, కాలుష్య నియంత్రణ అధికారి, జిల్లా అగ్నిమాపక అధికారి పరిశ్రమల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 12వ అవార్డులోని శ్రీరామ్‌నగర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అధికారులు, పార్టీ నాయకులతో కలిసి వార్డులోని ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో కొందరికే సంక్షేమ పథకాలు అందేవని, జగనన్న ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, పార్టీ అధ్యక్షులు ఏకా శివ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్ ఉస్మాన్‌సాబేగం, అర్జున, కౌన్సిలర్లు వీరమానినేని జగదీశ్వరి, భేతిరెడ్డి రత్నం, ఏఎంసి డైరెక్టర్లు సమ, లోకపరపు శారదా, సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, పార్టీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహశీల్దార్ అన్నాజిరావు తదితరులు పాల్గొన్నారు.

దళితులను అతి ఘోరంగా తిట్టిన ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

నర్సీపట్నం టీడీపీ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): దళితులను అతి ఘోరంగా తిట్టిన వైసిపి ఎస్ఆర్‌టి నేత ప్రభాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం టీడీపీ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అమెరికాలో ఉన్న వైసిపి నేత ప్రభాకర్‌రెడ్డి దళితులను ఇంత దారుణంగా తిడితే అతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. దళితులను ఇంత దారుణంగా తిడితే వైసిపిలో ఉన్న దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభాకర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైకాపా డెక్క శ్రీను పై సస్పెన్షన్ ఎత్తివేత

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పాయకరావు బొనంగి కి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు డెక్క శ్రీనివాసరావును గత నెల 28న వైసిపి పార్టీ నుండి సస్పెండ్ చేసిన విషయం తెలిసినదే. శుక్రవారం పరవాడ మండల వైసిపి ఆఫీస్ లోపార్టీ పెద్దలు రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావును డెక్క శ్రీనివాసరావు కలిసి జరిగిన పరిణామాలకు వివరణ ఇచ్చి విచారం వ్యక్తం చేసి భవిష్యత్తు లో ఇటువంటి పరిణామాలు జరగకుండా చూసుకుంటానని పార్టీ పెద్దలకు హామీ ఇవ్వడంతో. పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదేశాల మేరకు ఆయనపై వున్న సస్పెన్షన్ ను ఎత్తి వేసినట్లు ప్రకటించారు. శ్రీను సేవలను వైసిపి పార్టీ అభివృద్ధి కి ఉపయోగించవలసిందిగా . అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బందో నాగేశ్వరరావు, జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు. తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ రక్షణకై ఏ త్యాగానికైనా సిద్ధం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "విశాఖఉక్కు-ప్రజలందరిహక్కు" నినాదంతో 32 మంది ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవడం కోసం ఏ త్యాగానికైనా సిపిఎం పార్టీ సిద్ధంగా ఉన్నదని, ప్రైవేటీకరణ చేస్తున్న బిజెపిని బంగాళా ఖాతంలో ఈ రాష్ట్ర ప్రజానీకం కలిపేస్తారని సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కా॥వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

స్టీల్‌ప్లాంట్ రక్షణ కొరకు జివియంసి గాంధీ విగ్రహం వద్ద సిపిఎం పార్టీ ఉత్తరాంధ్ర 6 జిల్లాల కార్యదర్శులు ఎం. జగన్నాయుడు (విశాఖ), కె.లోకనాథం (అనకాపల్లి), పి.అప్పలనర్స(అల్లూరి), టి.సూర్యనారాయణ (విజయనగరం), డి.వెంకట రమణ (మన్యం), డి.గోవిందరావు (శ్రీకాకుళం)లు ఈ రోజు ఉదయం 10గంటల నుండి రేపు ఉదయం 10గంటల వరకు 24 గంటలు నిరహార దీక్షను చేపట్టారు. ఈ దీక్షలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ప్రారంభిస్తూ నరేంద్రమోడీ ప్రభుత్వం అదికారంలోకి వచ్చినప్పటినుండి ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. దానిలో భాగంగానే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను స్ట్రాటజిక్ సేల్ పేరుతో 100% అమ్మకానికి పెట్టిందన్నారు. విశాఖ కార్మిక వర్గం, ప్రజలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు ఐక్యంగా సుమారు 900 రోజుల నుండి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఆందోళన చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వుండే వైసిపి, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఒక ప్రక్క ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని చెపుతూనే మరో ప్రక్కన బిజెపితో అంటకాగుతూ నరేంద్రమోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా స్టీల్‌ప్లాంట్ కోసం మాట్లాడటంలేదన్నారు. ఈ అవకాశవాద రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, స్టీల్ ప్లాంట్‌ను రక్షించుకోవలసిన బాధ్యత రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరి మీద ఉందన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమం నిర్మిస్తామన్నారు. ఈ దీక్షలో కూర్చున్న వారిని దా॥గంగారావు(సిపిఎం 78వ కార్పొరేటర్) శిబిరంలోకి ఆహ్వానించగా, సిపిఎం విశాఖ కార్యదర్శి వర్గ సభ్యులు ఆరికెపోచి కుమార్ అధ్యక్షత వహించారు.

ఈ దీక్షలకు సంపూర్ణభావం తెలుపుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి మాజీ సభ్యులు ఎం.వి.ఎస్. శర్మ, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ, రైటర్స్ అకాడమీ ఛైర్మన్ లీడర్ పత్రిక సంపాదకులు వి.వి. రమణమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.సైదిరాజు, అది కవి నన్నయ్య యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ జార్జ్ విక్టర్, ఉత్తరాంధ్రాభివృద్ధి వేదిక కార్యదర్శి ఎ.అజాశర్మ, అంబేద్కర్ మెమెరియల్ సోసైటీ అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు కళ్యాణరావు, ప్రభాకరరావు, ఐలు రాష్ట్ర నాయకులు బి.వి.రామాంజనేయులు, స్టీల్‌ప్లాంట్ యూనియన్ నాయకులు జె.అమెధర్మ రామ్ (సిఐటియు), ఎన్. రామచంద్రరావు (ఐఎన్‌టియుసి), విశ్వా రామ్మోహన్‌కుమార్ (టిఎన్‌టియుసి), సురేష్ (సిఎఫ్‌టియుఐ) రమణారెడ్డి (డిఎల్), కె.శంకరరావు (ఎఐసిటియు), ఐద్వా కార్యదర్శి వై.సత్య వతి, రైతు సంఘం కార్యదర్శి జి.నాయిన బాబు, డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యు.ఎస్.ఎన్.రాజు, సంతోష్, ఎస్ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జె.నాయుడు, వార్వా జిల్లా కార్యదర్శి బి.బి.గణేష్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.సత్యనారాయణ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి మురళీధర్‌లతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల సిఐటియు నాయకులు కె.ఎం. శ్రీనివాసరావు, జి.కోటేశ్వరరావు, అమ్మన్న నాయుడు, సురేష్, పల్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కో-కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు తదితరులు మాట్లాడారు.

ఎమ్మెల్యే పుష్పశ్రీవాణికి నిరసన సెగ

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మిపురం మండలం చింతల పాడులో మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణికి నిరసన సెగ తగిలింది. గడప గడపకు కార్యక్రమం కోసం చింతల పాడుకు వెళ్లిన ఎమ్మెల్యే శ్రీవాణిని గిరిజనులు అడ్డుకున్నారు. ఆమె భర్త, జిల్లా వైకాపా అధ్యక్షుడు పరీక్షిత్ రాజు ఫ్లెక్లీలకు పేడ ముద్దలు రాసి నిరసన తెలిపారు. తమ సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? అని గిరిజనుల ఆమెను నిలదీశారు.

ఏపీ జెన్‌కో అతిథి గృహంలో.. 12 అడుగుల కొండ చిలువ కలకలం

అల్లూరి జిల్లా చింతూరు మండలం లోయర్ సీలేరు ప్రాజెక్టు మోతుగూడెంలోని.. ఏపీ జెన్‌కో అతిథి గృహం ఆవరణలో 12 అడుగుల కొండ చిలువ కలకలం సృష్టించింది. రాత్రిపూట విధులు నిర్వహించే సిబ్బందికి కొండ చిలువ కనిపించడంతో భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారాన్ని స్థానిక జెన్ కో ఉద్యోగి చింతా రాంబాబుకు తెలియజేయగా.. ఆయన వచ్చి దాన్ని పట్టుకున్నారు. అటవీ సిబ్బంది కొండచిలువను స్వాధీనం చేసుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

ఊహల ఊట

రచన: చాగంటి తులసి

మాఘమాసం అంటే పెళ్ళిళ్ళ మాసం. మిగతా విశిష్టతలకన్నా పెళ్ళిళ్ళది ముఖ్యమైన విశిష్టత.

ఈ మాఘమాసంలో పెళ్ళి చేసేస్తాం, ఈ ఏడు మాఘంలో చేసేస్తాం అంటూ ఇంట్లో కూచోపెడతారు, అడపిల్లకి చదువు చెప్పించడం ఆపేసి. చదివేవులే స్కూలు ఫైనలు వరకూ లేదా టెంత్ వరకూ అంటారు. అలాగే, ఆ అమ్మాయి కూడా పెళ్ళి కోసం ఈ మాఘం కోసం ఆ మాఘం ఎదురు చూస్తూ కూచుంటుంది. 'మాఘమాసాలు ఆగమేఘాల మీద వచ్చివెళ్తూ ఉంటాయి! కానీ ఏ మాఘంలోనూ పెళ్ళవదు! ఇదీ అడపిల్ల స్థితి!' అని ఎవరన్నా అంటే బామ్మ ఊరుకోదు. కత్తులు దూస్తుంది.

'పాపం డబ్బు అందితే చెడ్డామనుకున్నారు. అందకపోతే ఏం చేస్తారు? కట్నానికి %--% డబ్బు సమకూడాలా? ఏ తల్లికి ఏ తండ్రికి పిల్ల పెళ్ళి తొందరగా చేసేద్దామని? వచ్చే మాఘమాసంలో అందితే చెడ్డామనుకుంటారు. తప్పా?' అని తగాదాకు వస్తుంది. మరి చదువు చెప్పిస్తూ ఉండొద్దుగా అయ్యేవరకూ అంటే ఊఊహూఊ, చదువు చెప్పిస్తే దీనికన్నా ఎక్కువ చదువు ఉన్నవాణ్ణి తేవాలిట! వాడు మరింత కట్నం కావాలంటాడట! 'అంత కట్నం ఎక్కణ్ణుంచి తెస్తారూ? ఈ కట్నానికే డబ్బు ఎక్కడా పుట్టకపోతే %--% సమకూర్డం లేకపోతే! వాళ్ళ చేతుల్లో ఉంటే ఏనాడో చేసేవాళ్ళు. ఓ పిల్లాడి కాళ్ళు కడిగి అమ్మయ్య అనుకునేవారు! అడపిల్ల బరువు వదిలించుకునేవారు! అపచం లేదు! మాఘమాసాలు వచ్చి పోతున్నాయి!' అని వత్తాసు పలుకుతుంది.

అన్ని మాసాల్లోనూ మాఘమాసం విశిష్టమైనది అంటారు. అన్ని మాసాల్లోనూ నేనుండే మాసం మాఘమాసమే అంటాడు నారాయణుడు! ఆ రకంగా అందరూ ఈ మాసాన్ని విశిష్టమైనదే అంటారు. సూర్యుడి కిరణాలు దక్షిణాయనంలో కన్నా ఉత్తరాయణంలో వేడుగా పడతాయి. కళ్ళకి మంచిది. రెండు చేతులూ పైకెత్తి సూర్యుణ్ణి చూస్తూ పాదాలవరకూ వొంగి నమస్కారాలు చేయడమే సూర్యనమస్కారాలు. ఆ వ్యాయామం చేయటమే సూర్యనమస్కారాలు! మనవాళ్ళు దైవపరంగా పెట్టినదే అయినా అర్థవంతమైనది, డి విటమిను పుష్కలంగా దొరుకుతుంది. ఆరోగ్యానికి ఎంత మంచిదో!

ఈ పెద్దవాళ్ళు సూర్యనమస్కారం అంటే తూర్పువేపు తిరిగి వచ్చిరాని సూర్యుడికి నమస్కారం చేసి లెంపలు వాయించుకుని దణ్ణం పెడతారు. అది కాదు సూర్యనమస్కారం! ఎలా చెయ్యాలో అలా చెయ్యకుండా చేస్తున్నారు! ప్రయోజనకరం కానిది!

మాఘమాసంలో ఐదువారాలు వస్తాయి. మహాపాదివారాలు అంటారు కదా! చిక్కుడు ఆకులతో ఆవు పిడకల కింద తులసమ్మ కోట దగ్గర వండిన పరమాన్నం రుచి మామ్మాలుగా ఇళ్ళల్లో చేసే పరమాన్నం కన్నా ఎంతో రుచిగా ఉంటుంది. ఎందుకుండదూ? ఆవు పాలలో నీళ్ళు కలపకుండా కానిది బియ్యం వేసి ఉడకబెడతారాయిరి. కోవాలా దగ్గరపడి రుచిగా ఉంటుంది. నీళ్ళు కలిపి చేసే పరమాణ్ణం ఎక్కడ, ఈ పరమాణ్ణం ఎక్కడ! వెయ్యాళ్ళు వెయ్యాలి రెండింటినీ కలిపి చూడడానికి!

అంతేనా, సూర్యారాధన కదా! సూర్యుడి రథం పుల్లలతో చేసి తులసమ్మ కోట దగ్గర పెట్టి దణ్ణం పెట్టుకోవాలిట. ఆ రథం ఎంత బాగుంటుందో! అందరూ అంత బాగా చెయ్యలేరు. బామ్మ చేసినట్టూను. ఆవిడ దగ్గర నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయి. అమ్మ కూడా అలా చెయ్యలేదు! నేర్చుతనం కావాలి.

పేనలు నానబెట్టి మొక్కుపేనలు అయ్యేంతవరకూ ఉంచి కొంతమంది పిల్లలు లేని ఆడవాళ్ళు దణ్ణం పెట్టుకుంటారుట! పిల్లలు కలగాలని సూర్యుడికి మొక్కుకుంటారుట!

ఐదు అదివారాలూ నెత్తి మీద జిల్లేడు ఆకులూ రేగిపళ్ళూ పెట్టి నీళ్ళు పోస్తుంది నాకూ తమ్ముడికీ బామ్మ. అలా చేస్తే ఆరోగ్యంగా ఉంటామట! పిల్లలకే కాదు, పెద్దవాళ్ళు అలాగే తలమీద రేగుపళ్ళు జిల్లేడు ఆకులూ పెట్టుకుని స్నానం చేయాలిట. నాలుగు కాలాలపాటు ఆరోగ్యంగా ఉండటమే కాదు, నిండా నూరేళ్ళు జ్వరమని చీదకుండా బతుకుతారట! నాన్నని అలాగే పెట్టుకుని పోసుకోమంటుంది. నాన్న వీటిని నమ్ముతాడో లేదో తెలీదు! బామ్మ మాట కొట్టీడమే? ఏల్లేదు కాక ఏల్లేదు. తనూ పోసుకుంటాడు. తలమీద జిల్లేడు ఆకులూ రేగిపళ్ళూ పెట్టుకుని!

అమీను తాతగారు ఎంత పెద్దవారో! అయినా అలాగే స్నానం చేస్తారు. చిట్టి బామ్మగారూ అలాగే చేస్తారు! పాపం అమీను తాతగారికి రెండు కాళ్ళూ బోదకాళ్ళే. ఇంతింత లావుగా ఉంటాయి. వాటిని ఉడ్చుకుంటూ వెళ్ళి కుర్చీపీట మీద కూచుని రేగిపళ్ళూ జిల్లేడు ఆకులూ పెట్టుకుని స్నానం చేస్తారు.

ఏస్సీ రాజున్నా కూడా అలా చేయాల్సిందే! చేయకపోతే ఊరుకుంటారా? తాతగారు బామ్మగారూ ఇద్దరూ వాళ్ళిద్దరినీ దెబ్బలాడరూ? ఎంత ఏళ్ళు పెద్దవాళ్ళయినా వాళ్ళ అమ్మా నాన్నలు ఇంకా పెద్దవాళ్ళు కదా! మా ఇంట్లో పనిచేసే ముత్తమ్మని, చిట్టి బామ్మగారింట్లో పనిచేసే గైరమ్మనీ మా నూతి దగ్గరే నీళ్ళు తోడుకొని జిల్లేడు ఆకులూ రేగిపళ్ళూ ఇచ్చి నూతి నీళ్ళతో స్నానం చేయమంటారు! ఇద్దరికీ చెరో పాత చీర కట్టుకోడానికి ఇచ్చి స్నానం చేసిన చీరల్ని ఉతుక్కొమని సబ్బులిళ్ళని ఇచ్చి దొడ్లో ఆరేసుకోమంటారు! వాళ్ళూ అలాగే బుద్ధిగా స్నానాలు చేసి బట్టలు ఉతుక్కుని ఆరేసుకుంటారు, బామ్మాళ్ళు ఇచ్చిన పాత చీరలు కట్టుకుని. పాచిపని పూర్తి చేయడం అప్పటికే అయిపోతుంది కాబట్టి వాళ్ళ గూడేనికి వెళ్ళిపోతారు. మధ్యాహ్నం అంటూ చెంబులూ తోమడానికి వచ్చినప్పుడు అంట్లు తోమి ఏడి గుమ్మాలు తుడిచి పేడనీళ్ళతో కళ్ళాపు జల్లి ముగ్గు పెట్టి మర్నాటి పొద్దున్న చేయాల్సిన పనికి కూడా పూర్తిచేసుకుని వెళ్తారు!

మొదట్లో ఇద్దరు బామ్మలూ వాళ్ళ మీద ఇంతెత్తున లేచి 'తెల్లారేక పొద్దున్న గుమ్మం కడిగి ముగ్గుపెట్టి కళ్ళాపు జల్లి ముగ్గు పెట్టాలి కాని సాయంత్రం చేయడం ఏమిటి, బుద్ధీ జ్ఞానం ఉందా?' అని తిట్టిపోసేరు! తర్వాత ఏమనుకున్నారో ఏమో, వాళ్ళ మనసుని వాళ్ళు సరిపెట్టుకున్నారో లేకపోతే పొద్దున్న లేచేసరికి గుమ్మం ముందు శుభ్రంగా ఉంటోందని అనుకున్నారో కాని, ఊరుకున్నారు! సన్నేసి వచ్చి గేదె పాలు ఏతికేలోగా ఎలాగా తమ స్నానధ్యానాలు అవ్వాలి కాబట్టి అలాగ చేసేవారేమో తెలీదు!

ఈ పెద్దవాళ్ళ పనులు అర్థం అయి చావవు! ఏది ఎందుకు చేస్తారో! ఎవరూ వాళ్ళని పట్టించుకుని తిట్టేవాళ్ళు దెబ్బలాడేవాళ్ళు ఉండరు కదా! వాళ్ళు ఇతరులను తిట్టి దెబ్బలాడినట్టూనూ! అదీ ఏమయం!

నాన్న ఆడవాళ్ళ పనుల్లో జోక్యం చేసుకోడు. ఆడాళ్ళు వాళ్ళ ఏడుపు ఏదో వాళ్ళు ఏడుస్తున్నారు. వాళ్ళని సరిదిద్దడం ఎలాగూ కుదరదు. వాళ్ళు ఎవరి మాటా ఎలాగూ వినరూ అని ఊరుకుంటాడన్నమాట!

మాఘమాసంలో పెళ్ళిళ్ళు ఒడుగులూ మా జోరుగా జరుగుతాయి. అందరూ కావల్సిన చుట్టాలే స్నేహితులే! ఎంతమంది ఇంటికి వెళ్తాం అంటుంది బామ్మ. 'మీరు వచ్చి పిల్లా పిల్లాడి తలమీద అక్షింతలు వేసి ఆశీర్వదించాలి వర్ధనమ్మా! పెద్దవారు. పిల్లా పిల్లాడూ ఆనందంగా పిల్లాపాపనీ కనేసుకుని సుఖంగా ఉండాలని దీవించండి' అని పిలుస్తారు!

వెళ్ళక తప్పదు. అక్కడికీ కొందరిళ్ళకి అమ్మనీ నాన్ననీ వెళ్ళమంటుంది బామ్మ.

బామ్మతో పెళ్ళికి వెళ్తే ఒకలాగ ఉంటుంది. అమ్మతో వెళ్తే ఒకలాగా ఉంటుంది. బామ్మ నన్ను వెయ్యి కళ్ళతో చూస్తూ మధ్యమధ్య గదమాయిస్తూ ఉంటుంది. అమ్మ ఎంచక్కా నన్ను పట్టించుకోనే పట్టించుకోదు.

అమ్మ నన్ను పట్టించుకోకపోయినా నేను తోకలాగా అమ్మ వెనకాతలే ఉంటాను. అమ్మే పెళ్ళికుతురికి ముస్తాబు చేస్తుంది కదా, దాన్ని చూడాలి! చీర కట్టి పెద్ద జడని పాడుగ్గా వేసి చివరని జడగంటలు పెట్టి వాడాంజరాలు దవనం మరువాలతో జడ చుట్టూ వచ్చేటట్టు కడుతుంది. కళ్ళకు కాటుక పెట్టి ఆ కాటుకతోనే ఎడమబుగ్గ మీద గుండ్రంగా చుక్క పెడుతుంది. అందం కోసమా దిష్టి తగలకుండా ఉండటం కోసమా!

నుదుటిమీద కల్యాణం బొట్టు పెడుతుంది. ఆ బొట్టు భలేగా ఉంటుంది. పెళ్ళప్పుడే పెడతారట! ఉత్తి రోజుల్లో పెట్టుకోకూడదట. కుడి పక్కకీ కొక్కెం, ఎడం పక్కకీ కొక్కెలా తిరిగి కిందవేపుని ఆ రెండు వొంకీల నుంచి గీత లాగా లాగి కిందికి అర్థచంద్రాకారంగా తిప్పాలి. దాని కింద ఓ చుక్క, మధ్యన ఓ చుక్క పెట్టాలి. నుదుట మీద ఎలాగూ బొట్టు చుక్క ఉంటుంది కదా! ఇక చెవులకి జుంకాలూ మెళ్ళో గొలుసులూ చేతులకి గాజులూ వేళ్ళకి ఉంగరాలూ పాపిడిలో పాపిడి పింజెలూ పెట్టాలి. వాటినన్నిటినీ ముందే తన పక్కని డబ్బాలో పెట్టుకు కూచుంటుంది.

ఇవన్నీ చూసి తెలుసుకోవాలి కదా! నేను నా స్నేహితురాళ్ళతో బొమ్మలాట ఆడుకుంటున్నప్పుడు బొమ్మల పెళ్ళి కూడా చేయాలి, అప్పుడు ఇవన్నీ చేయెయ్యడ మరి! అందుకే అమ్మ వెనకాతలే తోకలా ఉండేది. వాళ్ళింటి పిల్లలూ నాతోపాటు కూచుని చూస్తూ ఉంటారు!

నాకూ వాళ్ళకీ అమ్మ పెళ్ళికూతురూ కూచున్న చాప మీద చోటు ఉండనే ఉండదు. ఆ అలంకరణ సరంజామా అంతా చుట్టూ పెట్టుకు కూచుంటారు మరి! మేం గచ్చు మీదే ఇటువేపూ ఆటు వేపూ కూచుని చూస్తాం. పెళ్ళికొడుక్కీ కళ్ళకి కాటుక పెడ్తారట. కాటుక చుక్క కుడిబుగ్గ మీద పెడ్తారట!

ఇవన్నీ పెట్టేసరికి పెళ్ళికూతురికి పెళ్ళికళ వచ్చేసిందని వాళ్ళ అమ్మ బామ్మా ఆ అమ్మాయి తల చుట్టూ చేతులు తిప్పి మెటికలు విరుస్తారు. అన్నట్టు చెప్పరం మరిచిపోయా, అమ్మ బంగారపు చేమంతి పువ్వు పెళ్ళికూతురి తల మీద పెడ్తుంది. వాళ్ల అమ్మ బామ్మా మెటికలు విరుస్తున్నప్పుడు మళ్ళా చూసేనేమో జ్ఞాపకం వచ్చింది.

నిజమే, ఇవన్నీ చేసేక ఆ అమ్మాయి మరీ అందంగా ఉంటుంది. అన్నీ పెడితే అమ్మక్క లేపితే తమ్మిక్క అంటారు.

నాన్నకి ఇష్టం ఉన్నా ఇష్టం లేకపోయినా జరీ అంచు పంచె లుంగీలా కట్టుకోవల్సిందే. బామ్మ మాటకి తిరుగు చెప్పలేడు కదా! కట్టుకుని వెళ్తాడు. అమ్మ అయితే తనకున్న పట్టుచీరలు అన్నీ పట్టుకెళ్తుంది. పెళ్ళి తంతు చూస్తూ ఎన్ని చీరలు మారుస్తుందో, ఒక్కొక్క తంతుకి ఒక్కొక్క చీర! నాకూ పట్టు పరికిణీ జాకెట్టూ వేస్తుంది! జడని వేసి పువ్వులూ పెడుతుంది. తను ఎలాగూ సిగచుట్టూ ఎర్రరాళ్ళ నాగరం పువ్వుల దండని నిండా పెట్టుకుంటుంది. బంగారం నగలు గాజులు చంద్రహారాలు దండలకి వంకీలు చెవులకు పెట్టుకునే రకరకాల దుద్దులూ అన్నీ పెళ్ళిలో మార్చి మార్చి పెట్టుకోడానికి. జుంకీలు వెళ్ళే ముందు తగిలించుకుంటుంది. నాకు బంగారం గొలుసు వెయ్యాలని తీస్తుంది కాని బామ్మ దెబ్బలాడుతుంది. అది ఆటలాడుతూ ఎక్కడన్నా పారేసుకు వస్తుంది. ఒకచోట నీతోపాటు బుద్ధిగా కూచుని పెళ్ళి చూస్తుందా ఏమిటీ? దానికి వెయ్యకపోయినా ఫర్వాలేదు అంటుంది! నిజమే! ఆ గొలుసు పారేస్తే ఇంకేమైనా ఉందా? బంగారం బోలుడు ఖరీదాయె!

'మదత చంద్రహారాలు వేసుకోలేదేమీ, నువ్వే పెళ్ళికూతురిలా ఉన్నావు!' అని నాన్న ఓసారి వెటకారంగా మాటాడితే బామ్మ దెబ్బలాటకు దిగింది. 'ఆడవాళ్ళు ఎలా ఉన్నారు ఏం చేస్తున్నారు అని మగాళ్ళు చూస్తే కద వాళ్ళకు తెలిసేదీ! ఆ పట్టు చీరలు, నగలూ అలా బీరువాల్లో మూలుగుతూ ఉంటాయి. ఇదిగో ఇలాగ ఏ పెళ్ళికో కాని కట్టుకోడానికీ పెట్టుకోడానికీ అవకాశం దొరుకుతుంది. ఉత్తి రోజుల్లో వంటింటి పనిలోనూ పిల్లల పనితోనూ, మొగుడు అడిగినవల్లా చెయ్యడంలోనూ కొట్టుకుచస్తూ పుంటారు! ఎప్పుడు చీరలు కట్టుకుంటార్రా నగలు పెట్టుకుంటార్రా?' అని నాన్నని గట్టిగా దెబ్బలాడింది.

నాన్న బుర్రొంచుకొని మాట రాక తన గదిలోకి వెళ్లిపోయాడు. నిజం ముందర ఎంతటివాడైనా తలవొంచవలసిందే! వొంచక తప్పదు!

ఒడుగులో చూద్దానికి తమాషా అయినది ఒకటి ఉంది. జందెం వేసుకుని పంచశిఖలు పెట్టుకుని ఒడుగు చేయించుకున్న అబ్బాయి వెళ్ళిపోతూ ఉంటే అబ్బాయి బామరిది ఒడుగు కుర్రాడి గిడ్డం కింద బెల్లంముక్క పెట్టి 'మా అక్కనిచ్చి పెళ్ళి చేస్తాం పెళ్ళిపాకు' అంటాడే అదీ! నాకయితే నవ్వొస్తుంది, ఆ వేషం చూసి! ఆ పంచశిఖలూ జందెం సంచినూ!

అందరి దగ్గరికీ వెళ్ళి భిక్ష అడుగుతాడే అప్పుడు అందరూ డబ్బు వాడి జోలెలో వేస్తారు. ఇది బాగుంది! ఒడుగు చేసుకుంటే బోలుడు డబ్బు దొరుకుతుంది! హాయిగా!

కొబ్బరాకుల పందిరి కింద అరటిచెట్లు గుమ్మం ముందు రెండువేపులా పెట్టిన తర్వాత జంబుఖానాలు పందిరి కింద పరిచిపెడ్తారు. మావిడాకులు గుమ్మానికి కడ్తారు. అన్నీ కలిసి వింతైన వాసన వేస్తూ ఉంటుంది! అదీకాక పెళ్ళికి వచ్చినవాళ్ళందరికీ కర్పూరం పుల్లలు ఇస్తారు కదా! కర్పూరం బిళ్ళని పుల్లకి ఎర్రదారంతో చుట్టబెట్టి కడ్తారు! మంచి వాసన వేస్తూ ఉంటుంది. పెళ్ళికొడుక్కీ, పెళ్ళికూతురికీ మెడల్లో కర్పూర దండలూ వేస్తారు. చెంకీలతో చుట్టి ఉన్నవి. ఆ పందిరికింద పెళ్ళి చూడ్డం మాటెలా ఉన్నా ఆ జంబుఖానా మీద పరిగెడుతూ ఆడుకోవచ్చు.

ఆవేళాళ్ళు పెళ్ళి పందిరి కింద సందడి సందడిగా పట్టుచీరలతో కట్టిన చీర కట్టుకుంటా నగలు పెట్టుకుని తిరుగుతూ ఉంటే పెళ్ళికి వచ్చిన మగవాళ్ళు విడిది ఇంటిలో పేకాట ఆడుతూ కూచుంటారు.

మంగళసూత్రం కట్టే వేళకి సన్నాయి టకోరా మేళం మా జానకమ్మ పెళ్ళికూతురాయెనే అని వాయిస్తూ ఉంటే ఏమర్రోయి, ఓమారు లేచి రండి %--పిల్లా పిల్లాడి మీద అక్షింతలు వేసి వెళ్ళండి, మంగళసూత్రం కడుతున్నాడు అని కేకేస్తారు. అప్పుడు వాళ్ళు ఎవరి చేతిలో ముక్కలు ఎవరి జాగా దగ్గర వాళ్ళు ఆ పేకముక్కల్ని బోర్లా పెట్టుకుని పెళ్ళి పందిరిలోకొచ్చి పిల్లా పిల్లాడి మీద అక్షింతలు వేసి ఆ తంతంతా అయ్యేంతవరకూ ఉండి మళ్ళా చతురుమ్మా పారాయణం కోసం వెళ్ళిపోతారు. మళ్ళీ భోజనాలు వడ్డించేస్తున్నారు రండర్రా అని కేక వేసేవరకూ అక్కణ్ణుంచి లేవరు.

పెళ్ళి తంతులో తలంబ్రాలు పోసుకుంటారే అది చూద్దానికి బాగుంటుంది. ఒకరి తలమీద ఒకరు పోసుకుంటూ! ఆఖర్రి పళ్ళేలు ఎత్తి పంతంగా నేను ముందు పోసేస్తా నేను ముందు పోసేస్తా అని పోటీపడుతూ పోసుకుంటారు!

ఆ వేళ పెళ్ళివారి విడిది ఇంట్లో పనిచెయ్యడానికి వెళ్ళిన తవిటమ్మ కొడుకుని, 'ఒరే నువ్వు ఈ పందిరి కింద ఆడుకో' అని అక్కడ ఉండమని విడిది ఇంట్లో ఉన్న వియ్యాలవారికీ కాఫీలు, ఉప్మాలు అన్నీ అందించడానికి వెళ్లింది.

పెళ్ళిలో చేసే ఉప్మా చాలా రుచిగా ఉంటుంది. అరిటాకు ముక్కలో జిడిపప్పు వేసి కమ్మటి నెయ్యి కారేటట్టు పొస్తారేమో అరటి ఆకు ముక్క నల్లగా కమిలిపోతుంది. దానికీ ఓ రుచి వస్తుంది. మామ్మూలప్పుడు చేసే ఉప్మాలో ఇవన్నీ వేసినా ఆ రుచి రాదు, అదేఉపిటో!

పెళ్ళి భోజనాలు అయితే మరీ గొప్పగా గమ్మత్తుగా ఉంటాయి. వరసగా కూచునే పంక్తి భోజనాలు, అదీ అరిటి ఆకుల్లోనే! పద్దన పూర్తయాక క్రీమద్రూరమణ గోవిందో హరో! అని దేవుడిని తలుచుకుని కుడి అరచేతిలో నీళ్ళు పోసుకుని ఆకు చుట్టూ తిప్పుకుంటూ పోసి తిందం మొదలుపెడ్తారు. ఇత్తడి చేటలతో అన్నం, రాగి జారీలతో నెయ్యి నూనే పడ్డిస్తూ వంట బ్రాహ్మలు వేడివేడిగా భోజనాలు పెడ్తారు.

పంక్తిలో కూచొని తింటామేమో అందరూ భోజనాలు చేసేంతవరకూ మనం తిందం అయిపోయినా కూచోవలసిందే! లేచి చెయ్యి కడుక్కోగూడదు. ఆకుపక్కన మనం పొడ్డు పెట్టేసినా చచ్చినట్టు కూచోవలసిందే. అంతా భోజనాల్చెయ్యడం అయ్యాక ప్రేవుకుని త్రేన్పేక అందరితో పాటూ లేవాలి. ఇత్తడి అండా దగ్గర వరసగా నిల్చుని ఇత్తడి చెంబులో నీళ్లు తీసుకుని ఒక్కొక్కరూ పుక్కిలించి ఉమ్మి నోరు కడుక్కునేవరకూ మన వంతు వచ్చేవరకూ ఆగవలసిందే. ఆ ఇత్తడి చెంబు ఇంత బరువు కదా, ఎడం చేత్తో దాన్ని ఎత్తలేక నేను అవస్థపడుతూ ఉంటే ఎవరో ఒకాయన 'ఉండమ్మా నేను నీ చేతిమీద నీళ్లు పొస్తాను కడుక్కుందువిగాని, నువ్వు ఎత్తలేవు చెంబు బరువు' అంటూ పొస్తాడు! బతుకు జీవుడా అని చెయ్యి కడుక్కుంటా. పుక్కిలించి ఉమ్మనం. ఆఖరిని బూరెముక్కని నోట్లో పెట్టుకున్నాను కదా! పుక్కిలిస్తే ఎలాగ? దాన్ని తీరిగ్గా నములుతూ తినొద్దూ అదీ సంగతి! ఆయనకి చాల్చాలు అని చేత్తో చూపెట్టి కడుక్కోడం పూర్తిచేస్తా.

పెళ్ళిపందిరి కింద జంబుఖానా మీద రాటల చుట్టూ తిరుగుతూ నేనూ తవిటమ్మ కొడుకూ ఆడుకుంటుంటే ఆ రాటలు ఊగిసలాడుతూ ఉన్నాయి, ఊడి పడిపోతాయేమో అన్నట్టు. లోతుగా పాతలేదేమో ఖర్మం! ఓ పెద్దాయన పందిరి ఊగిసలాడ్డం చూసి గబగబా వచ్చి, పిల్లలూ రాటలు పట్టుకుని ఊపుతూ ఆడకూడదు. కూచుని ఆడుకోండి. పరిగెడుతూ ఇటూ అటూ దొంగాట ఆడుకోండి అన్నాడు.

ఏం చేస్తాం? ఇద్దరమూ మోహాలు మోహాలు చూసుకుని చీడీ మించి కిందకీ కింద నుంచి చీడీ మీదకీ గెంతుతూ ఎవరు ఎన్ని గెంతులు గెంతేలో లెక్కపెడుతూ ఆడుకున్నాం.

ఇంతలో విడిది ఇంటినుండి తవిటమ్మ వచ్చి తన కొడుకుని తీసుకుని వెళ్లిపోయింది.

నేను ఒక్కర్తినీ ఏవిటి ఆడుకోవడం? నాలుగు రాళ్ళు ఏరుకొచ్చి చింతగింజల ఆటలాగ ఆడుకున్నా. ఎడం చెయ్యిని బోర్లా పెట్టి రాళ్ళని ఎగేస్తూ బొటనవేలు చుట్టూ తిప్పి కిందకి చేతి అడుక్కి తోసేసి, ఇలాగ రాళ్ళని ఎగేస్తూ అన్నిటినీ చేతి అడుక్కి తోసేస్తూ చివరని ఆ నాలుగురాళ్ళని చెయ్యెత్తి తిరిగి మీదకి ఎగేసి పట్టుకోవాలి. ఇలా ఎంతసేపని ఆడుకోనూ? విసుగొచ్చేసింది.

అది వదిలిపెట్టి ఏంచెయ్యాలో తోచక చూస్తూ ఉంటే అమ్మ వచ్చి, "పద జుట్టంతా రేగిపోయి పిచ్చిదాన్లా ఉన్నావు. పువ్వులన్నీ వాడిపోయి, కొన్ని రాలిపోయి. పద స్నానం చేసి కొత్త గౌను వేసుకుందువుగాని. పరికిణీ కట్టడం నాదే బుద్ధి పొరపాటు. చూడు ఎలా మాసేసుకున్నావో పట్టు పరికిణీని! కుంకుడుకాయ రసంతో ఉతకాలి దీన్ని ఇంటికి వెళ్లక" అంటూ లోపలికి తీసుకుని వెళ్లింది.

సత్య సాయి బృందం చే బ్యాగ్ ల తయారీ లో శిక్షణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యం లో ఆర్థికంగా వెనుకబడిన (18 నుండి 40 సంవత్సరాల వయస్సు) మహిళలకు జనపనార(జ్యూట్ బాగ్స్) సంచుల తయారీ లో ఉచిత శిక్షణా కార్యక్రమం.

శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యం లో ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు 18 నుండి 40 సంవత్సరాల వయస్సు మహిళలకు జనపనార(జ్యూట్ బాగ్స్) సంచుల తయారీ లో శిక్షణా కార్యక్రమం శ్రీ సత్యసాయి నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాశ్వత కేంద్రం, సిరిగుడినగర్, ఎండాడ, విశాఖపట్నం అందు 19.7.2023 నుండి సమయం 10 A.M నుండి 1p.m వరకు 30 రోజుల పాటు ఎంపిక చేయబడిన మహిళలకు క్వాలిఫైడ్ ఫ్యాకల్టీ చే ఉచిత శిక్షణ ఇవ్వబడును.

ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఆర్థికంగా స్వావలంబన/స్వయం ఉపాధి కల్పించాలనే సత్సంకల్పం తో శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆధ్వర్యం లో ఈ ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించబోతున్నారు.

శిక్షణ కోరు మహిళా అభ్యర్థులు కనీస విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణత లేదా ఫెయిల్ అయిన వారై ఉండాలి.

వివరాల కోసం శ్రీమతి అమ్మాజి గారు 9849822666 శ్రీ టీవీవీ సత్యనారాయణ 9849114748 లను సంప్రదించవచ్చు.

ఈ ఉచిత శిక్షణా కార్యక్రమం ఆర్థికంగా బలహీన వర్గాల మహిళలకు మాత్రమే.

ఏడు దశాబ్దాలపాటు ఓ డిపార్ట్‌మెంట్ స్టోర్‌లో పనిచేసిన మహిళ

ఏడు దశాబ్దాలపాటు ఓ డిపార్ట్‌మెంట్ స్టోర్‌లో పనిచేసిన ఓ అమెరికన్ మహిళ.. ఇటీవలే పదవీ విరమణ తీసుకున్నారు.

: 16 ఏళ్ల వయసులో ఓ డిపార్టుమెంట్ స్టోర్‌లో చేరిన ఓ అమ్మాయి సెలవు అనే మాట లేకుండా విధులకు హాజరవుతూనే ఉన్నారు. ఒకటి కాదు, పదేళ్లు కాదు.. పదవీ విరమణ చేసే వరకూ అదే నిబద్ధతను కొనసాగించారు. ఏకంగా ఏడు దశాబ్దాలపాటు సర్వీసులో కొనసాగిన ఆమె.. అనారోగ్యం/ఇతర కారణాలతో ఒక్కరోజు కూడా సెలవు పెట్టలేదట. ఇలా 90ఏళ్లు పూర్తిచేసుకున్న ఆమె ఇటీవలే సర్వీసు నుంచి పదవీ విరమణ చేసినట్లు అమెరికా మీడియా వెల్లడించింది.

టెక్సాస్‌కు చెందిన మెల్బా మెబానే (90) టైలర్ అనే స్టోర్‌లో 1949లో ఉద్యోగంలో చేరారు. 1956లో ఆ సంస్థను డిలార్డ్ కొనుగోలు చేసింది. తొలుత లిఫ్ట్ ఆపరేటర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. 74ఏళ్లపాటు అదే సంస్థలో కొనసాగారు. ఆ షాపింగ్ మాల్‌లో దుస్తులు, కాస్మెటిక్ విభాగంలోనే సుదీర్ఘ కాలం పనిచేశారు. ఇలా ఏడు దశాబ్దాల కాలంలో సెలవు లేకుండా విధులకు హాజరు కావడం విశేషం.

'మెబానే పనిచేసిన కాలంలో ఎంత మందికి శిక్షణ ఇచ్చారో లెక్క వేయలేం. ఆమె కేవలం సేల్స్ మహిళే కాదు, ఓ మాతృమూర్తి. ఎంతోమందికి స్ఫూర్తి. కేవలం విధుల్లోనే కాకుండా జీవితంలోనూ ఎన్నో సూచనలు చేస్తుంటారు. పనిచేసిన అన్ని విభాగాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. నిజంగా ఆమె అద్భుతం' అని డిలార్డ్ స్టోర్ మేనేజర్ మీడియాతో వెల్లడించారు. తనను దాదాపు 65 ఏళ్లుగా చూస్తున్నానని అన్నారు. ఇక పదవీ విరమణ అనంతరం మాట్లాడిన మెబానే.. 'ఆ స్టోర్‌లో ఉన్నవారంటే నాకు ఎంతో ప్రేమ.. నిత్యం విధులకు హాజరు కావడం నాకు చాలా ఇష్టం. ఇప్పుడు మాత్రం మంచి ఆహారం తీసుకుంటూ, ప్రయాణాలు చేస్తూ విశ్రాంతి తీసుకోవాలని అనుకుంటున్నా' అని చెప్పడం గమనార్హం.

చైన్ లాగి అంత మందిని కాపాడిన వ్యక్తి పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో ?

యాదాద్రి : హౌరా నుంచి సికింద్రాబాద్ వెళుతున్న ఫలక్‌నుమా రైలు (రైలు నెం. 12703)లో పెను ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా రైలులో మంటలు అలముకున్నాయి. ప్రయాణికులంతా అప్రమత్తమై వెంటనే దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పగిడిపల్లి - బొమ్మాయిపల్లి మధ్యలో రైలు సికింద్రాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే ఓ వ్యక్తి అప్రమత్తమై చైన్ లాగాడు. దీంతో ప్రయాణికులంతా హుటాహుటిన రైలు దిగి వెళ్లిపోయారు. క్షణాల్లోనే రైలు నుంచి దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్ని కప్పేశాయి. మంటల్లో ఆరు బోగీలు పూర్తిగా తగులబడిపోయాయి. అయితే ప్రస్తుతం ఆ చైన్ లాగిన వ్యక్తి పరిస్థితి బాగోలేదని తెలుస్తోంది. ఆ తరువాత అతను పడిన ఆందోళనకో ఏమో కానీ తీవ్ర అస్వస్థతకు గురైనట్లు సమాచారం. వెంటనే రైల్వే సిబ్బంది ఆయనను చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆసుపత్రికి తరలించినట్లుగా తెలుస్తోంది. ఇక చైన్ లాగిన వ్యక్తిది శ్రీకాకుళం జిల్లా పలాస అని సమాచారం.

భక్తులను నకిలీ టిక్కెట్లతో ముంచేస్తున్నారు

శ్రీవారి దర్శన టికెట్ల కోసం ఇబ్బందిపడే భక్తులనే ఆసరాగా చేసుకుని కొంత మంది దళారులు గత కొంతకాలంగా మోసాలకు పాల్పడు తున్నారు. శ్రీవారి దర్శనం టికెట్ల పేరుతో భక్తులకు నకిలీ టికెట్లను అందించడం, కొందరు ప్రజాప్రతినిధులు సిఫార్సుల లేఖలపై దర్శనాన్ని ఇప్పించి భారీగా నగదును వసూలు చేస్తున్నారు.

ఐదు రోజుల క్రితం హైదరాబాద్‌కు చెందిన ఓ భక్తుడు శ్రీవారి బ్రేక్ దర్శనం కోసం దళారి అభిషేక్‌ను ఆశ్రయించగా అతడు ఓ ముఠా ద్వారా భక్తుడిని మోసగించి రూ.11 వేలు వసూలు చేయడంతో పాటు నకిలీ రూ.300 ఎస్ఈడీ టికెట్లు అంటగట్టి మోసగించాడు. దీనిపై పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు రోజుల క్రితం తితిదే ఇంజనీరింగ్ విభాగంలో మజ్దూర్‌గా పనిచేసే శంకరయ్య హైదరాబాద్‌కు చెందిన ఓ భక్తుడికి ఓ టీచర్ ఎమ్మెల్సీ సిఫార్సు లేఖ ద్వారా ఆరు బ్రేక్ దర్శనాలు ఇప్పించి రూ.42 వేలు వసూలు చేశాడు. రూ.3 వేలు చేసే దర్శన టికెట్లకు భారీ మొత్తంలో వసూలుచేసి తితిదే విజిలెన్స్ అధికారులకు చిక్కాడు.

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శన టికెట్ల కోసం ఇబ్బందిపడే భక్తులనే ఆసరాగా చేసుకుని కొంత మంది దళారులు గత కొంతకాలంగా మోసాలకు పాల్పడుతున్నారు. శ్రీవారి దర్శనం టికెట్ల పేరుతో భక్తులకు నకిలీ టికెట్లను అందించడం, కొందరు ప్రజాప్రతినిధులు సిఫార్సుల లేఖలపై దర్శనాన్ని ఇప్పించి భారీగా నగదును వసూలు చేస్తున్నారు. వీరికి కొందరు ప్రజాప్రతినిధుల పక్కన ఉండే వారే సహకరిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. కొందరు ప్రజాప్రతినిధులే స్వయంగా శ్రీవారి దర్శనానికి భక్తులను తీసుకువస్తూ పట్టుబడిన సంఘటనలు ఉన్నాయి.

ప్రియుడితో భార్యకు వివాహం చేసిన భర్త

పట్నా: అలనాటి సూపర్‌హిట్ బాలీవుడ్ సినిమా 'హమ్ దిల్ దే చుకే సనమ్'లో హీరో తన భార్యను అమె ప్రియుడికిచ్చి వివాహం జరిపిస్తాడు. అచ్చం అలాగే ఓ భర్త తన భార్య ప్రేమించిన వ్యక్తితో దగ్గరుండి మరీ పెళ్లి జరిపించాడు. ఈ ఘటన బిహార్ లోని నవాడ జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..

నవాడలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని కొంతకాలంగా ఇష్టపడుతోంది. ఇదే క్రమంలో వారు దగ్గరయ్యారు. ఒక రోజు రాత్రి భర్త పని మీద బయటకు వెళ్లాడు. ఆ సమయంలో అమె ప్రియుడిని కలిసేందుకు అతడి ఇంటికి వెళ్లింది. వీరిని గమనించిన బంధువులు, స్థానికులు ఇద్దరిని కట్టేసి తీవ్రంగా కొట్టారు. గ్రామ పెద్దలు పంచాయితీ చేసి ఇద్దరినీ ఊరి నుంచి బహిష్కరించేందుకు నిర్ణయించారు. ఇంతలో తిరిగి వచ్చిన భర్త.. ఇద్దరినీ తీసుకు వెళ్లి ఊరిలోని గుడిలో వివాహం జరిపించాడు. దీంతో స్థానికులంతా అశ్చర్యపోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలిగా మారింది.

ఈ ఘటనపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు. అయితే.. ఆమె ప్రియుడికి గతంలోనే వేరొక యువతితో వివాహం జరిగింది. అంతేకాకుండా ముగ్గురు పిల్లలు కూడా ఉన్నట్టు సమాచారం.

ఘనంగా వైసిపి నేత జానకిరామరాజు జన్మదిన వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,82 వ వార్డ్ ఇంచార్జి, అనకాపల్లి జీవీఎంసీ సచివాలయాల జే. సి. ఎస్ ఇంచార్జి, మహాత్మ సేవ సంస్థ వ్యవస్థాపకులు మందపాటి జానకిరామరాజు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక వుడ్ పేట లో వున్న ఆయన కార్యాలయం వద్ద వైయస్సార్ సిపి నాయకులు, ఆత్మీయుల మధ్య జరిగాయి. జానకిరామరాజు అమెరికా లో ఉన్నప్పటికీ అత్యధిక సంఖ్యలో మిత్రులంతా పాల్గొనడం విశేషం. ముందుగా కేక్ కట్ చేసి, అనంతరం పేదలకు దుప్పట్ల పంపిణీ , గాంధీనగరం లో వున్న సత్యసాయి మందిరం లో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అనకాపల్లి జీవీఎంసీ సచివాలయం ఇంచార్జి కొణతాల మురళీకృష్ణ,83 వ వార్డ్ ఇంచార్జి, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ లు మాట్లాడుతూ, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ప్రతిపక్ష లో వున్నప్పుడు అనేక ఉద్యమాలలో పాలుపంచుకోవడమే కాకుండా అనకాపల్లి శాసనసభ్యులు గా గుడివాడ అమరనాథ్ గెలుపుకు ఎంతో కృషి చేసి తనదైన పాత్ర పోషించారన్నారు. తన శ్రీమతి మందపాటి సునీత ని 82 వ వార్డ్ కార్పొరేటర్ గా గెలిపించుకోవడం ద్వారా ప్రజల్లో తనకున్న అభిమానాన్ని చాటి చెప్పారన్నారు. మహాత్మ సేవా సంస్థ ద్వారా కూడా ఎన్నో సేవలు అందించడమే కాకుండా, అనేక రక్తదాన శిభిరాలు నిర్వహించడం ఆయనకే చెల్లిందన్నారు.

ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ సీపీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ళ నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి గైపురి రాజు, పట్టణ కార్యదర్శి కొరుకొండ రాఘవ, పట్టణ ఉపాధ్యక్షులు కొండూరు రవీంద్ర, గౌరీ పతి మాష్టారు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కడిమిశెట్టి సతీష్, మాజీ కౌన్సిలర్ నడిశెట్టి మదు, దాడి బోగలింగం, సకలా గోవింద్, ఉగ్గిన అప్పారావు, ఆదారి శ్రీనివాసరావు, బుద్ద బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంతో నలుగురికి ప్రాణదానం

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన మాత లక్ష్మీనారాయణ (19) తలకు గాయమై బ్రెయిడ్ డెడ్ కావడంతో, కుటుంబ సభ్యుల ఆమోదంతో యువకుడి అవయవాలను వివిధ ఆసుపత్రులకు రోడ్డు, విమాన మార్గాల్లో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి గురువారం తరలించారు.

కాకినాడ (గ్రామీణం (సర్వవరం జంక్షన్), న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన మాత లక్ష్మీనారాయణ (19) తలకు గాయమై బ్రెయిడ్ డెడ్ కావడంతో, కుటుంబ సభ్యుల ఆమోదంతో యువకుడి అవయవాలను వివిధ ఆసుపత్రులకు రోడ్డు, విమాన మార్గాల్లో గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి గురువారం తరలించారు. సీతానగరానికి చెందిన మాత వీరభద్రరావు కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు లక్ష్మీనారాయణ పదో తరగతి వరకు చదివి జగ్గంపేటలో దేవి ఫిషరీస్ ఇండస్ట్రీస్‌లో సహాయకుడిగా పనిచేస్తున్నాడు. శనివారం కంపెనీ పనిమీద ద్విచక్ర వాహనంపై వెళ్లగా మరో ద్విచక్ర వాహన దోడకుడు ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. కాకినాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చగా బుధవారం మధ్యాహ్నం పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో సర్వవరంలోని ట్రస్టు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు పరీక్షించి బ్రెయిన్‌డెడ్‌గా గుర్తించారు. ట్రస్టు హాస్పటల్స్ ఛైర్మన్ డా.కల్యాణచక్రవర్తి ఆధ్వర్యంలో వైద్యుల బృందం అవయవదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో వెంటనే ఆమోదం తెలిపారు. జీవన్‌దాన్ పోర్టల్‌లో నమోదు చేయగా, ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో వివిధ ఆసుపత్రులకు అవయవాలను తరలించారు.

కాకినాడ గ్రామీణంలోని ట్రస్టు ఆసుపత్రి నుంచి గురువారం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి విశాఖ, రాజమహేంద్రవరం వరకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అవయవాలు తరలించేందుకు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ చర్యలు తీసుకున్నారు. అయన ఆదేశాలతో సర్వవరం సీఐ ఆకుల మురళీకృష్ణ, ట్రస్టు హాస్పటల్స్ ఛైర్మన్ కల్యాణచక్రవర్తి ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది ప్రత్యేక అంబులెన్స్‌ల్లో అవయవాలు తరలించారు. ఒక కిడ్నీ ట్రస్టు ఆసుపత్రిలో ఉంచారు. మరో కిడ్నీ విశాఖ కేర్ ఆసుపత్రికి, ఊపిరితిత్తులు సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రికి, లివర్ విశాఖ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి, కళ్లను కాకినాడ ఐ బ్యాంకుకు తరలించారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి విశాఖకు రోడ్డు మార్గంలో, సికింద్రాబాద్‌కు విమానంలో అవయవాలు పంపారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడంతో కాకినాడ నుంచి రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయానికి కేవలం 47 నిమిషాల్లో అంబులెన్సు చేరుకుంది.

కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నందున ఎన్నో రోడ్డు ప్రమాదాలు చూశా, ప్రాణం విలువ తనకు తెలుసనే లక్ష్మీనారాయణ తండ్రి వీరభద్రరావు తెలిపారు. తన చిన్న కుమారుడికి బ్రెయిన్ డెడ్ అని వైద్యులు చెప్పగానే షాకైన గురయ్యామన్నారు. అవయవ దానంపై అవగాహన కల్పించిన తరువాత తన కుమారుడు భౌతికంగా తమమధ్య లేకపోయినా మరో నలుగురిలో జీవించి ఉంటాడన్న ఆలోచనతో అంగీకరించామని తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత దేవి ఫిషరీస్ యాజమాన్యం వైద్య ఖర్చులు భరించిందన్నారు.

ఆరోగ్య శ్రీ ప్రదాత డా. వై ఎస్ ఆర్ జయంతి (జూలై 8)



ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ వేదికపై అత్యంత ప్రజాదరణ పొందిన వ్యక్తులలో డా. వై ఎస్ రాజశేఖర రెడ్డి ఒకరు. అహంలేని వ్యక్తిత్వం కొందరికే చెల్లుతుంది. అలా జన్మించి జనం గుండెల్లో చిరకాలం గుర్తుండేలా గూడుకట్టుకున్న మహోన్నత వ్యక్తి యై ఎస్ రాజశేఖర్ రెడ్డి. ఆయన పూర్తిపేరు ఏరుగురి సందింట్ రాజశేఖర్ రెడ్డి. ఆయన జూలై 8,1949 లో రాజారెడ్డి, జయమ్మ దంపతులకు జమ్ములమడుగు మిషన్ ఆసుపత్రిలో జన్మించారు. ఆయన స్వస్థలం బలపనూరు. ఆయన విద్యాభ్యాసం కడప జిల్లా పులివెందుల లో ప్రారంభమైంది. కర్ణాటక లోని బళ్ళారి లో హై స్కూల్ చదువు, విజయవాడ లయోలా కళాశాలలో పి యు సి, గుల్బర్గా లోని ఎం.ఆర్.మెడికల్ కళాశాలలో మెడికల్ విద్యను అభ్యసించారు. ఎస్.వి.కళాశాల తిరుపతి లో హౌస్ సర్జన్ గా చేశారు. సహజ సిద్ధంగా నాయకత్వ లక్షణాలున్న వైఎస్ మెడికల్ కళాశాల విద్యార్థి సంఘం నాయకుడిగా ఎన్నికైనారు. ఇది ఆయన రాజకీయ ప్రస్థానానికి తొలి మెట్టు. 1975 లో యువజన కాంగ్రెస్ నాయకుడిగా రాజకీయ రంగంలోకి అరంగేట్రం చేశారు. 1978 లో తొలిసారిగా పులివెందుల నుండి రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా అవు - దూడ గుర్తుపై పోటీచేసి విజయం సాధించారు. తరువాత ఇందిరా కాంగ్రెస్ లోకి మారారు. వీరి జీవితకాలంలో మొత్తం ఆరు పర్యాయాలు శాసన సభ్యులు గా, నాలుగు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైనారు. రెండు సార్లు ఏ సి సి అధ్యక్షునిగా పనిచేశారు. ఒక డాక్టర్ గా వంద మందికి సేవ చేసే భాగ్యం కలుగుతుంది, కానీ రాజకీయ రంగంలో లక్షలాది ప్రజలకు సేవ చేసే భాగ్యం లభిస్తుంది కాబట్టే రాజకీయాలలోకి వచ్చినట్లు ఆయన చెప్పేవారు. నిజానికి 1969లో ఇంది రాగాంధీ చేపట్టిన బ్యాంకుల జాతీయీకరణ ఆయన్ని అమితంగా ఆకర్షించింది. కాంగ్రెస్ వైపు దృష్టి మరల్చేలా చేసింది. స్నేహాన్ని ప్రాణంగా భావించే వైఎస్ కి గుల్బర్గా మెడికల్ కళాశాలలో జరిగిన ఒక సంఘటన అతనికి మంచి స్నేహితున్ని ఇప్పించి. ఆయనే కే.వి.వి. రామచంద్రరావు. వీరిద్దరిదీ ఒకే ఆత్మ ,దేహాలు వేరు అనెంతలా ఉండేవారు. 1980లో టంగుటూరి అంజయ్య మంత్రి వర్గంలో తొలి సారిగా మంత్రి పదవి చేపట్టారు. 1980-82 లో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా, 1982 భవనం వెంకట్రామిరెడ్డి మంత్రి వర్గంలో అబ్కారీ, 1982-83 కోట్ల విజయ భాస్కర్ రెడ్డి మంత్రి వర్గంలో విద్యాశాఖ మంత్రిగా చేశారు. తను అనుకున్నది ఎంతటి కష్టమైనా, ఎంతటి నష్టమైనా సాధించాలనే పట్టుదల, తపన గల విశిష్ట వ్యక్తిత్వం గలిగిన వ్యక్తి వైఎస్సార్. కుల రహిత, మత రహిత సమాజం కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి వైఎస్సార్. 1999-2004 కాలంలో వైఎస్సార్ ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు గా పనిచేశారు . 2003 లో ఉయన ప్రారంభించిన "ప్రజా ప్రస్థానం" చరిత్రలో లిఖించబడినది. చేవెళ్ల నియోజకవర్గం నుండి శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వరకు 1476 కిలోమీటర్ల దూరం పాదయాత్ర నభూతో న భవిష్యత్ అన్నట్లు జరిగింది. మందుబెండల్లో 68 రోజుల పాటు 11 జిల్లాల గుండా సాగిన ఈ ప్రజా ప్రస్థానం పాదయాత్రలో డా.వైఎస్సార్ తలపాగా, పంచె కట్టుతో తెలుగు సంప్రదాయం. తో నేరుగా ప్రజలతో అనుసంధానమై వారి కష్టాలు వింటూ వారికి భరోసా కల్పిస్తూ రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సుఖంగా , సంతోషంగా జీవిస్తారని తెలుపుతూ కొనసాగిస్తున్నారు. 2004 జరిగిన శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్ నేతృత్వం లోని కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఏప్రిల్15, 2004 న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా దా వైఎస్సార్ ప్రమాణ స్వీకార చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తాను ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఉచిత విద్యుత్ హామీ అమలుకై తొలి సంతకం చేసి తన చిత్తశుద్ధి ని నిరూపించుకున్నారు. తన పరిపాలన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కొనసాగించారు. జలయజ్ఞం, ఆరోగ్య శ్రీ, కిలో బియ్యం రెండు రూపాయలకు, ఫీజు రీయింబర్సుమెంట్, పావలా వడ్డీ, పారిశ్రామిక అభివృద్ధి ఇలా అనేక రంగాల్లో తన ముద్రను మిగిల్చారు వైఎస్సార్. అధికారంలోకి రాగానే రైతుల రుణాలను మాఫీ చేశారు. పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధిదారులు గా ఉండాలని ఆయన చెప్పేవారు. తాను ఇచ్చిన హామీలను , అమలు చేసిన విధానాన్ని చూసి 2009 ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించి చారని 2009 లో ప్రజల వద్దకు వెళ్లారు వైఎస్సార్. తిరిగి విజయం సాధించి రెండవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రం నుండి 33 మంది ఎం పి లను అందించి కాంగ్రెస్ హై కమాండ్ వద్ద తిరుగులేని అభిమానం సంపాదించుకున్నారు. 2004 లో రాజన్ పల్లెబాట, 2005 లో రాజన్ నగరబాట వంటి ప్రజాహిత కార్యక్రమాల ద్వారా ప్రజల్లో బాగా మమేకమై పోయారు. తెలుగు భాషకు ప్రాచిన హోదా కల్పించడం లో వైఎస్సార్ పాత్ర శ్లాఘనీయం. అసంఖ్యాక ప్రజలకు నేరుగా సేవలందించడానికి రాజకీయాలే మార్గమని చిన్నప్పుడు వెంకటప్పయ్య మాస్టర్ చెప్పిన మాటలు రాజశేఖర్ రెడ్డి నీ రాజకీయాల వైపు మళ్లించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు తెలుసుకోవడానికి ఉద్దేశించబడిన కార్య క్రమం రచ్చ బండ లో పాల్గొనడానికి 2009, సెప్టెంబర్ 2 న చిత్తూరు కు వెళ్ళవలసిన వైఎస్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో నల్లమల అటవీ ప్రాంతంలో పాపురాల్ల గుట్ట వద్ద కూలిపోయింది. సెప్టెంబర్ 3 హెలికాప్టర్ ఆచూకీ గుర్తించిన అధికారులు అందులో గుర్తించడానికి సైతం వీలు లేకుండా కాలి పోయిన మృత దేహాలను చూసి నిర్ఘాంత పోయారు. దేశం మొత్తం డా.వైఎస్సార్ మరణంతో తల్లడిల్లింది. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన ప్రవేశ పెట్టిన పథకాల రూపంలో ఎప్పటి నిల్చుండి పోతారు. పేద ప్రజల దేవుడు వైఎస్సార్.

జోహార్ వైఎస్సార్.....

డా. జె.వి.ప్రమోద్ కుమార్

పైడిమెట్ట 9490833108.

జపాన్-భారత్ నడుమ బలమైన నావికా సంబంధాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత్-జపాన్ దేశాల మధ్య భద్రత, అంతర్గత సత్తా తెలుకునేందుకు వీలుగా 'జిమెక్స్-2023' పేరిట మూడ్రోజుల పాటు ప్రదర్శనలు నిర్వహించ నున్నట్టు ఇరు దేశాల నేవీ ప్రతినిధులు ప్రకటించారు. పసిఫిక్ రీజియన్ లో 12ఏళ్ల తరువాత ఏడో వార్షిక ద్వైపాక్షిక ఒప్పందాల ఒడంబడిక నేపథ్యంలో గాలి, నీటి ఉపరితలం, సముద్ర భూగర్భంలోనూ సర్వసత్తాక ప్రదర్శనలు చేసి ఒకరి బలాలు ఒకరు తెల్సుకుంటామని పేర్కొన్నారు. అయితే ఈ ప్రదర్శన కేవలం ఇరుదేశాల మధ్య స్నేహ భావ సంబంధాలు పెంచుకునేందుకే గాని, సాంకేతిక సహా పలు అంశాల్లో ఏటికేడు బలం పెంచుకునే ఉద్దేశ్యం మాత్రమేనన్నారు. విశాఖలోని డాక్ యార్డులో నిలిపిన ఐఎన్ఎస్ కొమర్తా షిప్ లో భారత్ తరపున రియర్ అడ్మిరల్ గురుచరణ్ సింగ్, జపాన్ తరపున ఆర్ఏ నిషియామా మాట్లాడారు. ఇరుదేశాల మధ్య స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రకటి0చారు.

జపాన్ ఇండియా మారిటైమ్ ఎక్సర్ సైజ్-2023

గురుచరణ్ మాట్లాడుతూ ఇరు దేశాల నేవీ సిబ్బంది ప్రస్తుతం హార్బర్ లో తమ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని, సీ ఫేస్ లో కూడా 8నుంచి 10వరకు మళ్లీ ప్రదర్శనలు ఉంటాయన్నారు. వృత్తి పరంగా ఏళ్ల తరబడి పొందిన సంయుక్త శిక్షణ ఇక్కడ ఉపయోగపడుతుందని, గతంలో నిర్వహించిన మిలాన్, వచ్చే ఫిబ్రవరిలో మరోమారు నిర్వహించే మిలాన్ ప్రదర్శనలకు కూడా ఇవి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. షిప్, ఎయిర్ క్రాఫ్ట్, ఫైటర్, ట్యా0కర్, సబ్ మెరైన్ వంటి వాటితో సర్వ సత్తాక ప్రదర్శనలు చేయడం వల్ల జపాన్-ఇండియా నేవీ మధ్య మరింత స్నేహాభావం పెరుగుతుందని భావిస్తున్నామన్నారు.

భారత నావికాదళ సత్తా అదిరింది

భారత నావికాదళ సత్తా అద్భుతం అని జపాన్ రియర్ అడ్మిరల్ నిషియమా అన్నారు. తాను రెండో సారి హాజరవుతున్నానని, జిమెక్స్ ప్రదర్శనల వల్ల రాజకీయ, ఆర్థిక, క్రీడాంశాల కంటే ఇరు దేశాల మధ్య నేవీ సంబంధాలు పెరుగుతాయన్నారు. సరిహద్దు జలాలు, సమాచార వ్యవస్థ భద్రత పెంపొందుతాయన్నారు. ఈ ప్రదర్శనల్లో మూడు నౌకలు పాల్గొ%%టున్నాయని, మేం చేసే ప్రదర్శనలో ప్రతిభను భారత్ గుర్తిస్తే..వారి ప్రతిభను మేం చూస్తాం అని ఆయన అన్నారు. ఇరు దేశాల ప్రతినిధులు, సిబ్బంది కలిసి కూర్చొని తమతమ అనుభవాల్ని ప0కుకుంటామని, మారిటైమ్ ఎక్సర్ సైజ్ ప్రాక్టీస్ కు ఈ జిమెక్స్-2023ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతుందని నిషియమా స్పష్టం చేశారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813,
7981904385

తెలంగాణ సహా 4 రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌లను ప్రకటించిన బీజేపీ

న్యూఢిల్లీ: తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల ఇన్‌చార్జ్‌లను బీజేపీ శుక్రవారంనాడు ప్రకటించింది. తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జిగా ప్రకాష్ జవదేకర్‌ను బీజేపీ అధిష్ఠానం నియమించింది. రాజస్థాన్ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలను ప్రహ్లాద్ జోషికి, ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలను ఓం ప్రకాష్ మాథుర్‌కు అప్పగించింది. మధ్యప్రదేశ్ ఎన్నికల ఇన్‌చార్జిగా భూపేంద్ర యాదవ్‌ను నియమించింది.

తెలంగాణలో ప్రకాష్ జవదేకర్‌కు కో-ఇన్‌చార్జిగా సునీల్ బన్సాల్ వ్యవహరిస్తారు. రాజస్థాన్‌లో నితిన్ పటేల్, కుల్దీప్ బిష్ణోయ్ కో-ఎలక్షన్ ఇన్‌చార్జులుగా, ఛత్తీస్‌గఢ్‌కు డాక్టర్ మన్సుఖ్ మాండవీయ కో-ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారు. మధ్యప్రదేశ్‌లో అశ్విన్ వైష్ణవ్ కో-ఇన్‌చార్జిగా ఉంటారు.

ఆగస్టు 6వ తేది సిఎమ్ ఆర్ ఫంక్షన్ హాలులో శ్రావణలక్ష్మి ఈవెంట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రావణమాసం సందర్భంగా గతంలో నిర్వహించినట్లే ఈ ఏడాది కూడా క్వీన్ ఈవెంట్ ఆధ్వర్యంలో శ్రావణలక్ష్మి ఈవెంట్ ను మరింత సందడిగా నిర్వహించేందుకు ఏర్పాటుచేస్తున్నామని సంస్థ నిర్వాహకురాలు మొదలవలస ఉషారాణి తెలిపారు.శుక్రవారం విశాఖ పౌరగ్రంథాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మిసెస్ వైజాగ్ 2018 , 2021 విజేతలు డాక్టర్ సంగీత గురువెల్లి, పీ సౌజన్య,మిసెస్ ఆంధ్రప్రదేశ్ 2021 విజేత రజని పైడి,పూర్వి కలెక్షన్స్ అధినేత రమ లతో కలిసి ఉషారాణి కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ .హిందూ సంప్రదాయం,సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా మిస్ శ్రావణ లక్ష్మి,మిసెస్ శ్రావణలక్ష్మి టైటిల్ పోటీలు ఆగష్టు ఆరున సీఎమ్ఆర్ ఫంక్షన్ హాల్ లో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఒక్కో విభాగంలో ఇరవైమంది మహిళలతో సాంప్రదాయ ర్యాంప్ వాక్ షో నిర్వహిస్తామని,అందరినీ ఆకట్టుకునేలా నిర్వహిస్తున్న ఈవెంట్లో పాల్గొనాలనే ఆసక్తి గల మహిళలు నిర్వాహకులను సంప్రదించాలని కోరారు.

పలువురు ప్రముఖులు,విశిష్ట అతిథులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారని ఈవెంట్లో సీనీ,బుల్లితెర నటీమణులు పాల్గొంటారని తెలిపారు.మీడియా పార్టనర్ గా వైజాగ్ విజన్,కో పార్టనర్ గా యుకే స్టుడియో,ప్రధాన స్పాన్సర్ గా పూర్వి కలెక్షన్స్ వ్యవహరిస్తారని ఉషా రాణి తెలిపారు.శ్రావణ శోభ ఉట్టిపడేలా నిర్వహించే ఈ ఈవెంట్ లో అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

ముగిసిన లాలం అంత్యక్రియలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం లాలం కోదూరు లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం భాస్కరరావు అంతిమ యాత్ర శుక్రవారం జరిగింది. భాస్కర్ రావు అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గం ప్రజలు పాల్గొన్నారు. మాజీమంత్రి విశాఖ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అంతిమ యాత్రలో పాల్గొని లాలం భాస్కరరావు పాడి మోసి ఆయన పట్ల తనకున్న స్నేహబంధాన్ని అభిమానన్ని చాటుకున్నారు. అంతిమ యాత్ర లో మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ , టిడిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కోటిని బాలాజీ. భాస్కర్ రావు పాడి పట్టుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు .టీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర తదితరులు కార్యక్రమంలో పాల్గొని భాస్కర రావుకు నివాళులు అర్పించారు.

బ్యాంకు లింకేజీ సద్వినియోగం చేసుకోండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): మహిళా సంఘాలు బ్యాంకు లింకేజిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో అనంతగిరి మండలాలనికి చెందిన 25 స్వయం సహాయ సంఘాలకు రూ.1కోటి 47 లక్షల 50 వేల చెక్కును పంపిణీ చేసారు. మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతూ బ్యాంకు లింకేజితో ఏం చేస్తారని అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు లింకేజిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఐటిడిఏ ఏ ఓ వి. అభిషేక్, డి ఆర్ ఓ, పి.అంబేద్కర్, ఎస్ డిసి, వి.వి. ఎస్. శర్మ డి ఆర్ డిఏ పి.డి. వి. మురళి, ఎల్.డి. ఎం. రవి తేజ, ఎపిఎంలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిరాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 06-8-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుకం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమొనీ
9393949345, 8074541283

Sugar Free Fitearly | సడిపయస్సులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారస్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లి" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.